Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 169 పేజీలు - 08

సోమవారం, సెప్టెంబర్ 11, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




# చంద్రబాబుకు రిమాండ్

- స్కిల్ డెవలప్ మెంట్ స్కాం కేసులో చంద్రబాబు అరెస్ట్
- ఆంధ్రప్రదేశ్ మొత్తం 144 సెక్షన్
- చంద్రబాబుకు రిమాండ్ విధించడంతో నిర్ణయం
- రాజమండ్రి జైలుకు చంద్రబాబు తరలింపు
- చంద్రబాబును కస్టడీకి కోరుతూ సిఐడి పిటిషన్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** చంద్రబాబునాయుడుకు రిమాండ్ విధించిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఏపీ పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. చంద్రబాబును జైలుకు తరలించనుండటంతో పరిస్థితులు శాంతియుతంగా ఉంచేలా ఏర్పాట్లు చేశారు. ఈ క్రమంలోనే ఏపీ వ్యాప్తంగా 144 సెక్షన్ విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు. తెలుగుదేశం పార్టీ శ్రేణులు రాష్ట్రంలో ఆందోళనలు, నిరసనలకు పిలుపు నిస్తుండటంతో శాంతి భద్రతలను పరిరక్షించేందుకు ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని మండలాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని డీజీపీ రాజేంద్రనాథ్ రెడ్డి ఉత్తర్వులు వెలువరించారు. అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు గానీ, సభలు గానీ నిర్వహించకూడదని పోలీసులు గట్టి హెచ్చరికలు జారీ చేశారు. ఇక స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో శనివారం తెల్లవారుజామును అరెస్ట్ అయిన చంద్రబాబునాయుడికి విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. దీంతో తెలుగుదేశం అధినేతను రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.

6లో

## చంద్రబాబును కస్టడీకి కోరుతూ సిఐడి పిటిషన్




ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టైన టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుణ్ని కస్టడీకి ఇవ్వాలని కోరుతూ సీఐడీ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో చంద్రబాబు నాయుడుని ప్రశ్నించాల్సి ఉందని సీఐడీ అధికారులు తెలిపారు. సీఐడీ దాఖలు చేసిన కస్టడీ పిటిషన్‌పై న్యాయస్థానం నేడు విచారించే అవకాశం ఉంది. మరోవైపు చంద్రబాబు నాయుడుకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ ఆయన తరఫు న్యాయవాదులు హైకోర్టులో నేడు బెయిల్ పిటిషన్ దాఖలు చేయనున్నారు.




# ముగిసిన జీ20 సదస్సు

## బ్రెజిల్‌కు బాధ్యతలు అప్పగించిన భారత్

- విజయవంతంగా ముగిసిన జీ20 సదస్సు
- అధ్యక్ష బాధ్యతలు బ్రెజిల్‌కు అప్పగింత
- కీలక నిర్ణయాలు తీసుకున్న జీ20 దేశాలు

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన జీ20 సమావేశాలు ముగిశాయి. ఈసారి అధ్యక్ష బాధ్యతలు తీసుకున్న భారత్ ఈ జీ20 శిఖరాగ్ర సదస్సును విజయవంతం చేసింది. ఈ క్రమంలోనే వచ్చే ఏడాది జీ20 శిఖరాగ్ర సమావేశాల అధ్యక్ష బాధ్యతలను బ్రెజిల్‌కు భారత్ అందించింది. జీ20 కూటమిని విస్తరించి ఆఫ్రికన్ యూనియన్‌ను చేర్చుకోవడం, ఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం కల్పించడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో భారత్ సక్సెస్‌ఫుల్‌గా ముగించింది. ఈ క్రమంలోనే అధికారికంగా జీ20 అధ్యక్ష బాధ్యతలను అప్పగించే ప్రక్రియ కూడా పూర్తయింది. అధ్యక్ష బాధ్యతల అప్పగింతలో భాగంగా బేటన్ లాంటి గవెల్‌ను బ్రెజిల్ అధ్యక్షుడు లులా డా సిల్వాకు భారత ప్రధాని నరేంద్ర మోదీ అందించారు. ఈ సందర్భంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలకు సంబంధించిన అంశాలను చేర్చినందుకు భారత్‌కు బ్రెజిల్ అధ్యక్షుడు లులా డా సిల్వా ధన్యవాదాలు తెలిపారు.జీ20 సమావేశాల సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ముగింపు ఉపన్యాసం చేశారు. జీ20 శిఖరాగ్ర సమావేశాల్లో భాగంగా శనివారం రోజు వన్ ఎర్త్, వన్ ఫ్యామిలీ, వన్ ఫ్యూచర్‌కు సంబంధించిన విషయాలపై విస్తృత స్థాయిలో చర్చించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని మోదీ వెల్లడించారు. వన్ ఎర్త్ వన్ ఫ్యామిలీ వన్ ఫ్యూచర్‌కు జీ20 సమావేశాలు వేదిక కావడం తనకు సంతృప్తిని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై జీ20 కూటమి దేశాలు చర్చించాయని తెలిపారు. ఈ క్రమంలోనే




ఐక్యరాజ్య సమితిలో చేయాల్సిన సంస్కరణలపైనా ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించడం గమనార్హం. ఈ సందర్భంగా భారత్ అధ్యక్షతన జరిగిన జీ20 సమావేశాలకు సంబంధించి ప్రధాని మోదీని బ్రెజిల్ అధ్యక్షుడు ప్రశంసలతో ముంచెత్తారు. సామాజిక అంశాలైన ఆకలికి వ్యతిరేకంగా పోరాటం, ఇంధన పరివర్తన, సుస్థిర అభివృద్ధిని జీ20 ప్రాధాన్యతలు చేర్చడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్యసమితి సెక్యూరిటీ కౌన్సిల్‌లో తీసుకురావాల్సిన మార్పులను ప్రధాని

6లో

వారాహి యాత్రలో

# 2 వేల క్రిమినల్స్

- హత్యలకు సైతం టార్గెట్ ఫిక్స్

- అక్రమంగా డబ్బులు సంపాదిస్తున్న వారు ఏపీని నాశనం చేస్తున్నారని పవన్ మండిపాటు
- సైకో జగన్ అందరినీ జైలుకు పంపించాలనుకుంటున్నారని విమర్శ
- వారాహి యాత్రలో 50 మందిని చంపేయాలని ప్లాన్ చేశారని ఆరోపణ



మంగళగిరి (ప్రశ్న న్యూస్) ఏపీ మాజీ సీఎం చంద్రబాబుకు తన మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్. గతంలో విశాఖలో నోవాటెల్ లో

6లో

# గవర్నర్ కోటాలో కొత్త వారి ఎంపిక తప్పదా.?

## - వారిద్దరి విషయంలో కేసీఆర్ పునరాలోచిస్తారా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ సీఎం కేసీఆర్ కొత్తగా ఇద్దరు ఎమ్మెల్సీ అభ్యర్థులను ఎంపిక చేయక తప్పదన్న వాదన వినిపిస్తోంది. ప్రస్తుతం ప్రభుత్వం పంపిన పేర్లను ఆమోదించేందుకు గవర్నర్ సిద్ధంగా లేరని తెలుస్తోంది. ఇప్పటికే ఖాళీ అయిపోయి చాలా కాలం అయిన రెండు ఎమ్మెల్సీ స్థానాలను నామినేటెడ్ కోటాలో భర్తీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం జూలై 31న జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నా ఇంకా దానికి గవర్నర్ ఆమోదముద్ర లభించలేదు. ప్రభుత్వం పంపిన ఫైళ్లను రాజ్‌భవన్ పరిశీలిస్తూ ఉన్నది. నెల రోజులు



దాటినా వారిద్దరి నియామకాలపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదు. వారికి అర్హతలు లేవన్నట్లుగా మాట్లాడటంతో ఇక ఫైల్ పెండింగ్ లోనే ఉంటుందన్న

6లో

# కుమ్మరించిన కుండపోత

- హైదరాబాద్‌లో కుండపోత వర్షం
- ట్రాఫిక్ జామ్ తో కష్టాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరాన్ని కుండపోత వాన ముంచెత్తుతోంది. ఆదివారం పొద్దున్నుంచి మేఘావృతమై ఉన్న నగరం ఒక్కసారిగా భారీ వర్షంతో వణికిపోయింది. ఉన్నట్టుండి మేఘం విరిగిపడిందా అన్న రేంజ్‌లో వర్షం దంచి కొట్టింది. దారి కూడా కనిపించనంత స్థాయిలో వర్షం కుమ్మరించింది. ఉరుములు,

6లో

# హైదరాబాదీలకు రూ.100 కోట్లతో ఇళ్లకు రిపేర్లు



- కేటీఆర్ కీలక ప్రకటన

- హైదరాబాద్ నగరవాసులకు మంత్రి కేటీఆర్ గుడ్ న్యూస్
- ఆ ఇండ్ల రిపేర్లకు 100 కోట్లు కేటాయించిన కేటీఆర్
- జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో ఆయా కాలనీల్లోని ఇళ్ల రిపేర్లు

6లో

# తెలంగాణ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- పలు ప్యానెల్లను ఏర్పాటు చేసిన కాంగ్రెస్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఈ ఏడాది చివరలో తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీ ఎలాగైన ఈ ఎన్నికల్లో విజయం సాధించి అధికార పీఠం దక్కించుకోవాలని చూస్తోంది. కర్నాటక తరహాలో రాష్ట్రంలో ఎన్నికల వ్యూహాలు అమలుచేస్తూ ముందుకు సాగుతోంది. ఇప్పటికే పలు హామీలను ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పలు

6లో

# ఏపీ బంద్‌కు టీడీపీ పిలుపు

- మేమూ కలిసి వస్తామన్న బీజేపీ, జనసేన

అమరావతి (ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ అధినేత, ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు.. అరెస్ట్ కావడం, విజయవాడలోని ఏసీబీ ప్రత్యేక కోర్టు ఆయనను జ్యుడీషియల్ కస్టడీకి పంపించడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు

6లో

# తెలంగాణలో బీజేపీకి ఫుల్ డిమాండ్

- టికెట్ల కోసం వెల్లువెత్తిన దరఖాస్తులు
- ఇప్పటివరకు 6,003 దరఖాస్తులు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఎన్నికల హడావుడి జోరుగా నడుస్తోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రధాన పార్టీలు ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. ఎలాగైనా ఈసారి బీఆర్ఎస్‌ను ఓడించి తాము

6లో

# రాజ్‌ఘాట్‌లో మహాత్మునికి నివాళులర్పించిన జీ20 నేతలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) భారతదేశ రాజధాని ఢిల్లీలో జీ20 సదస్సు జరుగుతుంది. జీ20 సదస్సు రెండో రోజున రాజ్‌ఘాట్‌లో మహాత్మ గాంధీకి ప్రపంచ నేతలు నివాళులర్పించారు. రాజ్‌ఘాట్‌కు చేరుకున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, యూకే ప్రధాని రిషి సునాక్, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్, కెనడా పీఎం జస్టిన్ ట్రూడో, జపాన్ పీఎం ఫుమియో కిషిడా, దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్ సుక్ యోల్, జర్మనీ ఛాన్సలర్ ఓలాఫ్ స్కోల్జ్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోని, రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్, టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగన్‌లతో పాటు పలు అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులకు ప్రధాని మోదీ స్వాగతం పలికారు. అనంతరం వారంతా రాజ్‌ఘాట్‌లో మహాత్మ గాంధీ సమాధి వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులు అర్పించారు.

# ఒకసారి అవకాశం ఇవ్వండి మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా

**- శేరిలింగంపల్లి ప్రజలను గుండెల్లో పెట్టుకొని చూసుకుంటా**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ యాదవ్.**





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆశీర్వదించండి మిమ్మల్ని గుండెల్లో పెట్టుకొని చూసుకుంటానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారబోయిన రవికుమార్ యాదవ్ ఉన్నారు.ఆదివారం కొండాపూర్ మసీద్ బండ లోని తన నివాసం నుండి 500 మంది బిజెపి నాయకులు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు,మహిళల కోలాహలంతో భారీ ర్యాలీగా తరలి నాంపల్లిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం రవి కుమార్ యాదవ్ తన దరఖాస్తును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడు మీ అందరికీ రుణపడి ఉంటానని, నియోజకవర్గ ప్రజలను గుండెల్లో పెట్టి చూసుకుంటానన్నారు. యువకుడ్ని, ఉత్సాహవంతుణ్ణి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలతో,నియోజకవర్గ ప్రజల కష్టాలు తెలిసినవాణ్ణి ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలను నామరూపాల్లేకుండా చేసి అత్యంత మెజార్టీతో భారతీయ జనతా పార్టీ గెలుపుకు కృషి చేస్తానని,ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈరోజు ఇంత పెద్ద సంఖ్యలో వచ్చిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, కంటెస్టెంట్ కార్పొరేటర్లు, మహిళా మోర్చా, యువ మోర్చా, దళిత మోర్చా, ఓబీసీ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి

**-ప్రభుత్వ విప్ గాంధీ**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ. 2.5 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను ఆదివారం ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అనారోగ్యంకు గురై,ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు.వైద్య చికిత్స కి సహకారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి, కుమార్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలి

**-కాంగ్రెస్ జాతీయ సోషల్ మీడియా ఇంచార్జ్ మను జైన్**





శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో ప్రభుత్వ ఏర్పాటే లక్ష్యంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ సోషల్ మీడియా ఇంచార్జ్ మను జైన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం గాంధీభవన్ లో తెలంగాణ ప్రదేశ్ సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్ సమావేశంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి,శేరిలింగంపల్లి యువ నేత,సోషల్ మీడియా స్టేట్ కో కన్వీనర్ దుర్గం శ్రీహరి గౌడ్ లతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మను జైన్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, అక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజలకు తీసుకెళ్లి,కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని కార్యకర్తలకు ఆయన సూచించారు.రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వివిధ వ్యూహాలను సిద్ధం చేసి తమ వంతు బాధ్యతగా పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని కోరారు.అలాగే సామాజిక,వివిధ మాధ్యమాల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ప్రగతి, విజయాలను విస్తృతంగా ప్రచారం చేసి పార్టీని సామాన్యుడికి చేరువేయాలని ముందుకు సాగాలన్నారు. రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందుకు ప్రతి ఒక్కరు సంసిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివసేన రెడ్డి, సోషల్ మీడియా స్టేట్ కో కన్వీనర్ దుర్గం శ్రీహరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్‌లోని శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమలలో భాగంగా ఆదివారం కూచిపూడి గ్రామం నుండి విచ్చేసిన కూచిపూడి గురువర్యులు చింతా రవి బాలకృష్ణ శిష్య బృందంచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆద్యంతం అలరించాయి.అంబపరకు, నర్తన గణపతిం, జానుత శబ్దం, మహిషాసుర మర్దిని, చిదంబరాష్టకం, గరుడగమన రారా,నగుమోము కలవాణి, కదిరి నృసింహుడు, దశావతారాలు, రావణాస్తవం, రామాయణ శబ్దం,కృష్ణం వందే జగద్గురుం, మొదలైన అంశాలను ప్రదర్శించి మెప్పించారు. నృత్య రూపకంలో కళాకారులు సుస్మిత, శ్రావ్య, రామలీల, హరిశ్రీ, ధన్యశ్రీ, జాహ్నవి, ప్రజ్ఞా చౌదరి, త్రిషిత, ఆరతి, అనన్య, జస్విత, నందిని చక్కని అభినయంతో ప్రదర్శించిన నృత్య ప్రదర్శన విశేషంగా ఆలోచించాయి.

## ఘనంగా ఇఫ్కో డైరెక్టర్ జన్మదిన వేడుకలు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )ఇఫ్కో డైరెక్టర్, భారాస రాష్ట్ర నాయకులు దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం హైదరాబాదులోని ఇంటి వద్ద, మెదక్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఘనంగా జరిగాయి.నియోజకవర్గంలోని మెదక్, రామయంపేట తో పాటు వివిధ మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున శనివారం రాత్రి హైదరాబాదులోని ఎమ్మెల్యే ఇంటికి చేరుకున్నారు. రాత్రి 12 గంటలకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి దంపతుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరిపారు. కేక్ కట్ చేసి దేవేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువా, పూలమాలలతో సన్మానించారు ఆదివారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి. కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తల్లి వచ్చారు. కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భారస పట్టణ అధ్యక్షులు గంగాధర్, కౌన్సిలర్ రాజు, కోఆప్షన్ సభ్యులు ఉమర్, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్చార్జ్ జుబేర్, మోచికిషన్, బి ఆర్ఎస్వి నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ సాక్షిగా మంత్రి హరీష్ రావు అబద్దాలకోరు

**గతేడాది ఇదే రోజు మెడికల్ కళాశాల మంజూరు చేశారని**

**హరీష్ ను సన్మానించిన అజ్ఞానులెవరు?**

**మెదక్ బీఆర్ఎస్ నేతలది బానిసమనస్తత్వం**

**కాంగ్రెస్ ను తిడితేనే వారికి పదవులు**

**టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ**





మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ చాకలి ఐలమ్మ వర్ధంతి రోజున గతేడాది మంత్రి హరీష్ రావు మెదక్ జూనియర్ కళాశాలలో పచ్చి అబద్ధాలు చెప్పారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ఆరోపించారు. ఆదివారం నాడు చాకలి ఐలమ్మ వర్ధంతి పురస్కరించుకొని మెదక్ లో ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ సాక్షిగా మంత్రి హరీష్ రావు అబద్ధాల పుట్ట అన్న విషయం రుజువైందన్నారు. 2022 సంవత్సరంలో మంత్రి హరీష్ రావును పెళ్లి కొడుకుల ఊరేగించి మెడికల్ కళాశాల మంజూరు కృతజ్ఞతగా మెదక్ జూనియర్ కళాశాలలో భారీ సన్మాన కార్యక్రమం చేసిన అజ్ఞానులు ఎవరని ఆయన ప్రశ్నించారు. మెడికల్ కళాశాల మంజూరు కాకుండా ని సన్మానించిన ఇంగిత జ్ఞానం లేని నేతలు బీ ఆర్ ఎస్ లోనే ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. చరిత్రలో ఇంతటి బానిసత్వం గల నేతలు లేరని, ఇక భవిష్యత్తులో కూడా పుట్టారని ఆయన విశ్లేషించారు. నరనారాన బానిసత్వం నింపుకొని మంత్రి హరీష్ రావుకు ఊడిగం చేస్తున్నారని ఆక్షేపించారు. మెదక్ పై మంత్రి హరీష్ రావు పెత్తనానికి స్థానిక ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి అసమర్థ వైఖరి కారణమన్నారు. మెదక్ నీళ్లు నిధులు నియామకాలను ఎమ్మెల్యే పద్మ తమ స్వప్రయోజనాల కోసం మంత్రి హరీష్ రావుకు గిఫ్ట్ గా ఇచ్చారని ఆరోపించారు. ఇక్కడ జరుగుతున్న అన్యాయాలపై అధికార పార్టీ నేతలు కూడా చీ కొడుతున్నారని మండిపడ్డారు. మెదక్ ప్రజల ఆత్మగౌరవం కోసం గొంతెత్తే తనను విమర్శిస్తే మెదక్ లోని అధికార పార్టీ బానిసలకు పెద్ద పదవులు వస్తాయా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ను తిడితే హరీష్ రావు పదవులు ఇస్తారేమో కానీ మెదక్ ప్రజలు చరిత్ర హీనులుగా గుర్తిస్తారని ఆయన పేర్కొన్నారు. 40 ఏళ్లుగా మున్సిపల్ చైర్మన్ లు పనిచేసిన నేతలే మెదక్ వెనుకబడిందని బాధపడడం విడ్డూరంగా ఉందన్నారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లు మెదక్ వెనుకబాటుపై మొసలి కన్నీరు కార్చే బానిస నేతలకు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో పోరాటపటిమ రావాలని ఆయన కాంక్షించారు.

**టెట్ అభ్యర్థులకు ఇబ్బందులు రానివ్వకుండా ఈ నెల 14 న బంద్**

ఈనెల 15న టెట్ పరీక్ష ఉన్నందున తమ మెదక్ బంద్ పిలుపును 14 న నిర్వహిస్తామని తెలంగాణ పీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ పేర్కొన్నారు. అభ్యర్థుల విన్నపం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్ మొల్సబ్, సీనియర్ నాయకులు నాగిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ సల్మాన్, పట్టణ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మాడూర్ నవీన్, శ్రీశైలం, జాకీర్, బాలరాజ్ గౌడ్, కోటిరాజు, మధు తారక్, శాలిపేట రాజు, శేరిపల్లి అనిల్, వెంకట్రావు పల్లి కిషన్, వెంకటేష్, అర్జున్, అమీర్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలసి నివాళులర్పించిన..!!

**టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులు గౌడ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )నేడు తెలంగాణ వీరమాత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రెడ్డిపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ చిత్రపటనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన టిపిసిసి రాష్ట్ర ప్రతినిధి ఆంజనేయులు గౌడ్ నర్సాపూర్ మండల ఉప్ప సర్పంచ్ ఫోరం అధ్యక్షులు అశోక్ గౌడ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ముందుండి దొరలను గడగడలాడించి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎదిరించి కొట్లాడిన వీరవనిత మన చాకలి ఐలమ్మ ఆమె ధీరత్వం అందరికీ స్ఫూర్తి దాయకం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో రజాక్క సంఘం అధ్యక్షులు శ్రీను ఉపాధ్యక్షుడు యదయ్య నర్సింలు నగేష్ మల్లేష్ రాములు మహేష్ క్రిష్ణ అనిల్ కుమార్ ప్రవీణ్ రమేష్ దుర్గ ప్రసాద్ వెంకటేష్ చిన్న నర్సింలు భూషణ్ గౌడ్ మెదక్ జిల్లా యుత్ కాంగ్రెస్ నాయకులు శివప్రసాద్ గౌడ్ నర్సాపూర్ మండలం బీసీసెల్ జనరల్ సెక్రటరీ మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మెదక్ ఎమ్మెల్యే అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న గుండారం మనోజ్ గౌడ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ మెదక్ అసెంబ్లీ టికెట్ కోసం హవేలీ ఘనపురం మండలం ముత్తాయికోట గ్రామానికి చెందిన యువ న్యాయవాది గుండారం మనోజ్ గౌడ్ ఆదివారం నాడు హైదరాబాదులోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు సమర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేవలం బిజెపి ద్వారానే సాధ్యమని, చాయి అమ్ముకునే సాధారణ వ్యక్తిని దేశ ప్రధానిని చేసిన పార్టీ బీజేపీ అని, మోడీ జీ, యోగిజీ, అమిత్ షా లాంటి మహోన్నత వ్యక్తులు అనుక్షణం దేశం కోసం పనిచేస్తున్నారని, దేశభద్రత దౌత్య సంబంధాల విషయంలో ప్రపంచ దేశాల మన్ననలు పొందుతూ భారత్ ను విశ్వ గురువు గా నిలిపే ప్రయత్నంలో వారిని ఆదర్శంగా తీసుకుని పనిచేస్తామన్నారు. ఖచ్చితంగా మెదక్ టికెట్ తనకే ఇవ్వాలని బీజేపీ అధిష్టానాన్ని విజ్ఞప్తి చేశారు.

## నేతాజీ నగర్ కాలనీ అధ్యక్షునిగా ఎన్నికైన లింగం యాదవ్



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రామంతపూర్ డివిజన్ నేతాజీ నగర్ కాలనీ సంక్షేమ సంఘాని కి నిర్వహించిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా కాలనీ అధ్యక్షుడిగా జి.లింగం యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సీఎం మల్లేష్, కోశాధికారులుగా ముంత శ్రీశైలం, గోసుల చింటూ, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు చాంద్ పాషా ,సిద్ధి లింగం, యాదగిరి, బోసాని పవన్ కుమార్, కాయ ఉపేందర్, వెంకటేశం చారి, రమేష్, సాయిబాబా, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షులు లింగం యాదవ్ మాట్లాడుతూ రెండేళ్ల పాటు ఉండే తన పదవీకాలంలో ప్రజాప్రతినిధులు అధికారులు కాలనీ పెద్దల సహకారంతో కాలనీ సమస్యల పై అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని నాపై నమ్మకంతో అధ్యక్షుడు గా బాధ్యతలు అప్పగించిన పెద్దలందరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

# సంపాదకీయం

## జర్నలిస్టు రచయిత

ప్రపంచంలోని గొప్ప రచయితల్లో కొంతమంది వృత్తిరీత్యా జర్నలిస్టులుగా పనిచేశారు. ఒక రచయిత జర్నలిస్టు అయితే తన రోజువారీ 'స్టోరీ'లకు కథనబలాన్ని ఇవ్వగలడు. కానీ తమలోని రచయితనూ, జర్నలిస్టునూ వేరుగా ఉంచుకోవడానికే చాలామంది ప్రయత్నించారు. అనివార్యంగా ఆ రెండు పాత్రలూ కలిసిపోయే సందర్భాలు రావొచ్చు.

అయితే, పూర్తి స్పృహతో తనలోని రచయితతో జర్నలిస్టును మేళవించినవాడు ట్రూమన్ కపోటి. ఆ మేళన ఫలితంగా నాన్%--%ఫిక్షన్ నవల ఉద్భవించింది. సాహిత్యానికి ఒక కొత్త ప్రక్రియను 'పరిచయం' చేసిన ట్రూమన్ కపోటి (30 సెప్టెంబర్ 1924 %--% 25 ఆగస్ట్ 1984) శతజయంతి సంవత్సరానికి ప్రారంభం ఇది.

యూఎస్‌లోని లూసియానా రాష్ట్రంలో జన్మించిన ట్రూమన్ కపోటీ ఐదేళ్లప్పుడే బడికి నిఘంటువు మోసుకెళ్లేవాడు. ఎనిమిదేళ్ల వయసులోనే రచయిత అవుతాననుకున్నాడు. చాలామందికి జీవితం సగం ముగిసేదాకా తమకు ఏం కావాలో తెలీదు. కానీ తాను ఆ కోవలోకి చెందని ప్రత్యేక జీవినని కపోటికి తెలుసు.

'ద న్యూయార్కర్' సహా ఇతర పత్రికలకు పనిచేస్తూనే, కథలు రాశాడు. ఇరవైల్లోకి వచ్చేనాటికే ఆయన సెలబ్రిటీ. 'ఆధునిక సాహిత్యపు ఆశాదీపం' అని మెచ్చుకున్నాడు సోమర్‌సెట్ మామ్. 'బ్రేక్‌ఫాస్ట్ ఎట్ టిఫనీస్' (1958) నవలికతో కపోటి పేరు మార్మోగిపోయింది.

రోజూ కనబడే చంద్రుడు కొన్నాళ్లుగా వార్తల్లో ఉన్నాడు. 1959లో రష్యా చంద్రుడి మీద దిగింది. అదే ఏడాది అమెరికాలో పెరోల్‌లో ఉన్న ఇద్దరు నేరస్థులు కాన్సాస్‌లోని ఒక ధనిక రైతును దోచుకోవడానికి పథకం వేశారు. ఇంట్లోకి ప్రవేశించి, యజమాని, ఆయన భార్య, వాళ్ల ఇద్దరు కౌమార కూతుళ్లను బంధించారు. తీరా నగదు రూపంలో ఏమీ దొరకదు. కేవలం సాక్ష్యంగా మిగిలిపోతారని నలుగురినీ హత్య చేశారు.

అది అమెరికాలో పెను సంచలనం సృష్టించిన నేరవార్తల్లో ఒకటి. దాని ఆధారంగా ఆరేళ్ల పరిశోధన అనంతరం 'ఇన్ కోల్డ్ బ్లడ్' (1965) రాశాడు కపోటి. దీనికి వాడిన కథనాత్మక పాత్రికేయ టెక్నిక్‌ను 'నాన్‌ఫిక్షన్ నవల' అన్నాడు. జర్నలిజం, కథనం కలిసి కొత్త కళారూపానికి దారి తీయగలదని భావించాడు.

సృష్టించే సామర్థ్యం ఉన్నప్పుడు, వాస్తవ కథనం కోసం శ్రమ పడటం దేనికి అన్న వైఖరి కొందరు రచయితల్లో ఉంటుంది. సీరియస్ రచయితల కళాత్మక స్థాయికి జర్నలిజం తగనిది అన్న అభిప్రాయమూ ఉండకపోదు. ఇదంతా కాదన్నా, ఒక మనిషి వ్యక్తిత్వాన్ని వడగట్టి రచనలోకి తేవడం అంటే చాలా రకాలుగా సిద్ధపడాలి.

'బ్రేక్‌ఫాస్ట్ ఎట్ టిఫనీస్' తన క్యారెక్టర్‌నే పెట్టి రాశాడని ఒకావిడ 8 లక్షల డాలర్లకు తెచ్చిన (విఫల) దావాను ఎదుర్కొన్న చేదు అనుభవం అప్పటికే కపోటికి ఉంది. పైగా, ఎంత నిజజీవిత కథనానికైనా ఊహాశక్తి లేకపోతే ప్రాణం పోయలేము. 'లిటెరరీ ఫొటోగ్రాఫర్'లా సూక్ష్మాంశాలను మనసులోకి ఎక్కించుకోవాలి. 'హ్యూమన్ టేప్ రికార్డర్'లా మారాలి.

మరి విషయ సేకరణ ఎట్లా? తలుపులు తట్టడం సరే, వాళ్ల మనసులను మీటడం ఎలా? కపోటి ముందు ఆ ప్రాంతానికి వెళ్లి, అక్కడ కొన్నాళ్లు ఉన్నాడు.

ఒక ఇంటర్వ్యూలా మాట్లాడితే అసౌకర్యం కాబట్టి, టేప్ రికార్డర్లు ఉపయోగించలేదు. వెళ్లేముందు ఒక సాధన చేశాడు: స్నేహితుడు ఓ పుస్తకంలోని పేజీలను చదివి వినిపిస్తాడు. దాన్ని కపోటి విని, తిరిగి రాసేవాడు. 'దాదాపు 95 శాతం కచ్చితత్వం' సాధించాడు.

ఇన్ని చేసినా వార్తా కథనాలకు కాలం చెల్లిపోయే ప్రమాదం ఎక్కువ. వాస్తవ ఘటన ఒక తార్కిక ముగింపునకు వస్తే తప్ప రచనను ముగించలేం. ఈ సందర్భంలో తార్కిక ముగింపు అంటే, నేరస్థుల ఉరిశిక్ష అమలు కావడమే. రచయిత ఆ క్షణం కోసం ఎదురుచూడాలి.

# అష్ట దిక్పాలకులు

1. ఇంద్రుడు–తూర్పు దిక్కు. ఇతని భార్య పేరు శచీదేవి.
   ఇతని పట్టణం అమరావతి. అతని వాహనం ఐరావతం. వీరి ఆయుధం వజ్రాయుధము.
2. అగ్ని–ఆగ్నేయ మూల. ఇతని భార్య పేరు స్వాహాదేవి. ఇతని పట్టణం తేజోవతి.
   అతని వాహనం తగరు. వీరి ఆయుధం శక్తిఆయుధము.
3. యముడు–దక్షిణ దిక్కు. ఇతని భార్య పేరు శ్యామలాదేవి.
   ఇతని పట్టణం సంయమిని. అతని వాహనం మహిషము. వీరి ఆయుధం దండకము.
4. నైఋతి–నైఋతి మూల. ఇతని భార్య పేరు దీర్ఘాదేవి.
   ఇతని పట్టణం కృష్ణాంగన. అతని వాహనం గుఱ్ఱము. వీరి ఆయుధం కుంతము.
5. వరుణుడు–పడమరదిక్కుఇతని భార్య పేరు కాళికాదేవి.
   ఇతని పట్టణం శ్రద్ధావతి. అతని వాహనం మొసలి. వీరి ఆయుధం పాశము.
6. వాయువు–వాయువ్య మూల. ఇతని భార్య పేరు అంజనాదేవి.
   ఇతని పట్టణం నంధవతి. అతని వాహనం లేడి వీరి ఆయుధం ధ్వజము.
7. కుబేరుడు–ఉత్తర దిక్కు. ఇతని భార్య పేరు చిత్రరేఖాదేవి.
   ఇతని పట్టణం అలక. అతని వాహనం నరుడు వీరి ఆయుధం ఖడ్గము.
8. ఈశాన్యుడు–ఈశాన్య మూల. ఇతని భార్య పేరు పార్వతీదేవి.
   ఇతని పట్టణం యశోవతి. అతని వాహనం వృషభము. వీరి ఆయుధం త్రిశూలము.



## పెళ్లిళ్లు అయినా.. వ్రతాలైనా

# శ్రావణ మాసంలో వెండి ఉంటేనే కిక్కు!






వ్రాజలరా వ్రనస్కారాలం, నోములూ వ్రతాలు, పెండ్లిళ్లూ పేరంటాలు%ో% శుభకార్యం ఏం పెట్టుకోవాలన్నా శ్రావణానికే ఓటేస్తారు మనవాళ్లు. పసుపు దంపు చప్పుళ్లూ, వాయనాల ముచ్చట్లూ ఈ నెలలోనే వినిపిస్తాయి. ఆయా వేడుకలకు మరింత ఘనంగా మలిచే ఉద్దేశంతో అక్కడ వాడే రోలూ రోకళ్ల నుంచి వాయనాల బుట్టల దాకా వెండితో తయారు చేస్తున్నారు డిజైనర్లు.

పెండ్లి ముచ్చట మొదలయ్యేది పసుపు దంచడంతోనే. హల్దీ ఫంక్షన్‌గా పిలుస్తూ ఇప్పుడు దాన్ని ప్రత్యేకంగా జరుపుతున్నారు. ఈ వేడుకకు మరింత శోభను తెచ్చేలా రోలు, రోకళ్లతోపాటు విసురురాయినీ రజతంతో తీర్చిదిద్దుతున్నారు. పూర్తి వెండి రోళ్లతోపాటు, చెక్కవాటికి వెండి రేకులతో డిజైన్ చేసినవీ ఉంటున్నాయి ఇందులో. స్తోమతను, అవసరాన్ని బట్టి చేయించుకునేలా అరచేతిలో పట్టేంతవాటి నుంచి నిజమైన వస్తువులంత పెద్దవాటి వరకూ రూపొందుతున్నాయి.

**నోముల కోసం..** శ్రావణ మాసం చేసే మంగళగౌరీ నోము, వరలక్ష్మీ వ్రతాలు లాంటివాటిలో తాటాకు బుట్టలో వాయనం పెట్టి ఇచ్చే ఆచారమూ కొన్నిచోట్ల ఉంది. ఇప్పుడు తాటాకు స్థానంలో డిజైనర్లు వెండితోనూ బుట్టల్ని అల్లుతున్నారు. అంతేకాదు, చేట వాయనాల కోసం వెండి చేటలనూ తయారు చేస్తున్నారు. అందులోనూ వెదురు అల్లికను పోలి తయారయ్యేవి కొన్నయితే, చేట లోపల లక్ష్మీదేవి, ఏనుగులు ఉండేవీ, పూలూ తీగల్లాంటి డిజైన్లు ఉన్నవీ మరికొన్ని రకాలు. చేట వాయనంలో పెట్టి ఇచ్చే తాంబూలాలూ, దువ్వెనల్లాంటివీ రజతంతోనే తీరుస్తున్నారు. చేటలను కూడా మన ఇష్టాన్నిబట్టి చిన్నాపెద్దా సైజుల్లో కొనుక్కోవచ్చు. ఇక, వ్రతాల సందర్భంలో పెట్టుకునే కలశాన్ని కూడా అచ్చంగా వెండితోనే చేస్తున్నారు. ఇంతకుమునుపు ఇందుకోసం అష్టలక్ష్మి చెంబులను వాడేవాళ్లం. ఈ నమూనాలోనూ కొబ్బరికాయ, పూలు, మామిడాకులు కూడా వెండితోనే చేసినవి పూర్ణకలశం రూపంలో దొరుకుతున్నాయి. వీటిలోనూ రాళ్లు, ఎనామిల్ ఉన్నవీ చూడచక్కగా గొలుసులు వేలాడేవీ వస్తున్నాయి. అంతేకాదు, అందమైన డిజైన్లు తీర్చి వాటిమీద బంగారు పోత పోసినవీ ఉంటున్నాయి. ఆయా పేర్లతో వెతికితే వీటిని చేసిపెట్టే ఆన్‌లైన్ జువెలరీ సంస్థలు కనిపిస్తాయి. కాదంటే వెండి, బంగారు షాపుల్లోనూ లభ్యమవుతున్నాయి. మీ అవసరాన్ని బట్టి నచ్చిన వస్తువులకు రజత పతకాన్ని అలంకరించండి మరి!



# బాధలో ఉన్న మగాళ్ల కోసమే ఈ గ్రూప్..

## – ఇక్కడ మీ కష్టాలు చెప్పుకుని ఎంతసేపైనా ఏడవచ్చు



ఏడుపు తన్నుకొస్తుంది. ఏడ్వలేరు. మగవాళ్లు ఏడిస్తే.. సమాజం నవ్వుతుంది మరి. బాధ కలుగుతుంది. ఎవరితోనూ పంచుకోలేరు. పంచుకుంటే.. నలుగురిలో చులకన అయిపోతారు పాపం. ఎంతకాలం ఉద్వేగాల్ని దాచుకోవాలి? దాచుకున్నకొద్దీ గుండె బరువెక్కుతుంది. మెదడు వేడెక్కిపోతుంది. మానసిక సమస్యలకు దారితీస్తుంది. అధిక రక్తపోటు, గుండె సమస్యలు వచ్చినా రావచ్చు. పురుషుల్లో గూడుకట్టుకున్న భావోద్వేగాల భారాన్ని దింపేసి, సాంత్వన చేకూర్చడానికి ఆవిర్భవించిందే.. బిరాదరి. ఇది పురుషులకే ప్రత్యేకమైన సమూహం. సభ్యులు జూమ్ కాల్స్ ద్వారా భావోద్వేగాలను పంచుకుంటారు. ప్రస్తుతం బెంగళూరులోనే సేవలు లభ్యం. తమిళనాడుకు చెందిన సంగీత ఉపాధ్యాయుడు శివేన్ ప్రేమ్, బెంగళూరు నివాసి కల్పేశ్ మోరే.. ఇద్దరి సంకల్పానికి ప్రతి రూపమే బిరాదరి. ఇది పురుషుల కోసం ఏర్పాటు చేసిన వేదిక. ఇప్పటికే మహిళల కోసం జనాన్, గుల్‌నార్ తదితర సంస్థలు పనిచేస్తున్నాయి. పాపం మగాళ్లకే ఒక్క వేదికా లేదు. ఆ లోటు తీర్చడానికే శివేన్, కల్పేశ్ దీన్ని స్థాపించారు. ఇక్కడ పురుషులకే సభ్యత్వం. బిరాదరి మెంబర్స్ ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకూ ఆన్‌లైన్‌లో సమావేశం అవుతారు. కొంతసేపు ధ్యానం చేస్తారు. ఆ తర్వాత తమ సమస్యలు పంచుకుంటారు. భావోద్వేగాలను స్వేచ్ఛగా వెల్లడిస్తారు. వినేవారూ శ్రద్ధగా వింటారు. ఎలాంటి తీర్పులూ ఇవ్వరు. ఏవైనా స్పందనలు ఉన్నా.. వాటిని చాట్ బాక్స్‌లో పంచుకోవాలి. పద్యం, పాట, ఏదో ఓ కళా ప్రదర్శనతో నాటి సమావేశాన్ని ముగిస్తారు.'ఒక్క సైకియాట్రిస్ట్‌తో తప్ప ఇప్పటివరకు నేను ఎవరితోనూ నా భావాలను పంచుకోలేదు. కానీ, బిరాదరి సమావేశాల్లో మాత్రం మనసు విప్పగలుగుతున్నా. నేను చేసిన తప్పులను చెప్పుకొంటున్నా. ఇతరులు చెప్పిందీ సావధానంగా వింటున్నా' అంటూ తన అనుభవాల్ని వ్యక్తంచేస్తున్నాడు సమీర్ మిశ్రా అనే సభ్యుడు. తను ముంబైలో ఐటీ ఉద్యోగి. ఏడాదిగా బిరాదరితో ప్రయాణం సాగిస్తున్నాడు. కరోనా కాలంలో బిరాదరి జూమ్ కాల్స్‌లో భాగమయ్యే సభ్యుల సంఖ్య ఎక్కువగా ఉండేది. ఆ తర్వాత కొంత తగ్గిపోయింది. ఇందులోని సభ్యులంతా 21 45 ఏండ్ల వారే.మోరే, ప్రేమ్ చిన్నప్పటినుంచీ తల్లి సమక్షంలోనే ఎక్కువగా గడిపారు. ఏ సమస్య వచ్చినా అమ్మతోనే పంచుకున్నారు. వయసు పెరిగేకొద్దీ పెద్దరికం వచ్చింది. మగవాడు అనే ముద్ర పడింది. తల్లికి, చెల్లికి చెప్పుకొనే పరిస్థితి లేకపోయింది. స్నేహితులతో షేర్ చేసుకోడానికి కూడా నామోషే. దీంతో ఉద్వేగాలన్నీ పోగైపోతున్న భావన కలిగింది. అప్పుడే ఓ వేదిక అవసరం తెలిసొచ్చింది. 'సాధారణంగా పురుషులు తాగడానికో, గాసిప్స్ మాట్లాడుకోడానికో కలుసుకుంటారు. ఈ సమావేశాల్లో కూడా తొలినాళ్లలో కొందరు సభ్యులు చేతిలో గ్లాసుతో స్క్రీన్ మీద ప్రత్యక్షమయ్యేవారు. ఆ తర్వాత, మద్యనిషేధం విధించారు.'నేను ఓ అమ్మాయిని మనసారా ప్రేమించాను. కానీ తను మాత్రం నిట్టనిలువునా ముంచేసి పోయింది' అంటూ ఓ దేవదాసు తన గోడు వెళ్లగక్కుకుంటాడు.మగజాతిని అంతం చేయడానికే పుట్టినట్టు కనిపిస్తుంది' అంటూ ఓ ట్రైనీ మేనేజర్ కన్నీళ్లు పెట్టుకుంటాడు.'ఏమని చెప్పమంటారు బ్రో. మా ఆవిడ నన్ను రోజూ చితకబాదేస్తుంది.

అత్తింటివాళ్లకు చెబుదామంటే ఆత్మాభిమానం అడ్డొస్తుంది' అంటాడో సంసారి.భావోద్వేగాలను అణచుకోవడం, వెలివేతకు గురికావడం, ఒంటరితనం, అనుబంధాల సమస్యలు, వృత్తికి సంబంధించిన ఒత్తిళ్లు.. ఇలా బిరాదరి సమావేశాల్లో అనేకం చర్చకు వస్తాయి. ఇది భావోద్వేగాలు పంచుకుని ఓదార్పు పొందే వేదిక మాత్రమే. ఇక్కడ ఎలాంటి చికిత్సా అందించరు. సమావేశాల్లో పాల్గొనేవాళ్లు బిరాదరి నిర్వాహకులకు ఒక సెషన్‌కు రూ. 200 నుంచి రూ. 700 మధ్య చెల్లించాల్సి ఉంటుంది. అయితే రుసుము తప్పనిసరి కాదు. ఇష్టం ఉంటేనే!

# సింగరేణి సంస్థలో డిపెండ్ల సమస్యలను పరిష్కరించాలని వినతి



మంథని (ప్రశ్న న్యూస్ ) సింగరేణి సంస్థలో ఉద్యోగం చేసి మెడికల్ అన్ ఫిట్ అయిన వారి పేర్ల సమస్యలు మరియు డిపెండెంట్ వయసు 35 సంవత్సరాలు దాటిన వారి సమస్యలను పరిష్కరించాలని టీబీజీకేఎస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డికి డిపెండెంట్ లు వినతి పత్రం అందజేశారు మా తండ్రులు సింగరేణి నందు మారు పేర్లతో పని చేయడం జరిగిందని, సొంత గ్రామంలో తల్లిదండ్రులు పెట్టిన పేరుతో ఉన్నారని, మా చదువులు సొంత పేర్లతో ఉన్నాయని మా తండ్రులు మారుపేరుతో పని చేయడం వలన ఈ పి ఆర్ లో ఉన్న పేర్లు మా సర్టిఫికెట్స్ నందు ఉన్న పేర్లు వేరుగా ఉండటం వలన కొంతమంది డిపెండెంట్ వయసు 35 సంవత్సరాలు పై పడటం వలన విజిలెన్స్ రాయడం జరిగిందని తెలిపారు అందులో మేము సొంత పిల్లలమని తేలిన మా ఉద్యోగాలు పెండింగ్లో ఉంచారని తెలిపారు. ఈ కారణంగా మా తండ్రులు పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని మెడికల్ పెట్టుకోవడం వలన వారికి ఉద్యోగం లేక మాకు ఉద్యోగం రాక ఆర్థికంగా మానసికంగా క్షోభ అనుభవిస్తున్నామని తెలిపారు. ఇట్టి విషయంపై ముఖ్యమంత్రి కెసిఆర్ 2017 వ సంవత్సరంలో ప్రగతి భవన్ లో సింగరేణి లో మారుపేర్లు మారుస్తామని హామీ ఇచ్చారని, అసెంబ్లీ లో డిపెండెంట్ వయసు 40 సంవత్సరాలు పెంచుతామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. మాకు సొంత పేర్లతో ఉద్యోగం వచ్చే విధంగా చేరుకున్న ఒప్పందాన్ని సర్క్యులర్ వచ్చే విధంగా మాకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కటుకు శ్రీధర్, దాసరి హరికృష్ణ, సంగనవేని రాజు, దుర్గం శ్రీనివాస్, ఈ తిరుపతి, కయ్యం తిరుపతి, మొగిలి సతీష్, తొట్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు

# చిన్న సమ్మయ్య ఆరోపణలు అవాస్తవం




మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని మండలం మల్లేపల్లి గ్రామ శివారులోని సర్వే నెంబర్ 2 లో గల 08.18 ఎకరాల భూమి విభజితమై ఉన్నదని నల్లి బుచ్చమ్మ తెలిపారు. ఆదివారం మంత్రపురి ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. శనివారం తన పెదనాన్న కుమారుడు రిటైర్డ్ విఆర్ఓ మల్లేపల్లి నివాసి అయిన ఎరుకల చిన్న సమ్మయ్య ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి చెప్పిన విషయాలు వాస్తవమని ఖండించారు. వాస్తవానికి సర్వేనెంబర్ 2 1987 పూర్వం 8 ఎకరాల 18 గుంటల భూమి ఉన్నదని అన్నారు. సదరు భూమి ముసుకుల వెంకటరెడ్డి ద్వారా డాక్యుమెంట్ నెంబర్ 484/87 ప్రకారం 18 వేల తన భర్త నల్లి రాయలింగు కొనుగోలు చేశాడని తెలిపారు. దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ తన వద్ద ఉన్నాయని తెలిపారు. తన భర్త మరణానంతరం తాను విరాసత్ ద్వారా సర్వేనెంబర్ 2/%ూ%, లో 2 ఎకరాలు, సర్వేనెంబర్ 2/1లో 1ఎకరం పట్టాదారు పాస్ పుస్తకం ద్వారా హక్కులు కలిగి ఉన్నానని అన్నారు. సర్వేనెంబర్ రెండులో 6.12 ఎకరాల భూమిలో 12 గుంటలు మల్లేపల్లి ఎస్సీలకు నివేశన స్థలాలకు పోగా మిగతా ఆరు ఎకరాల్లో చిన్న సమ్మెకు 3 ఎకరాలు నల్లి రాజలింగుకు 3 ఎకరాలు పట్టా చేయడం జరిగిందని అన్నారు. ఎరుకల చిన్న సమ్మెకు సర్వేనెంబర్ 2 సర్వేనెంబర్ 2/%ూ%, సర్వేనెంబర్ 2/1లో 6.12 ఎకరాల భూమి ధరణి ప్రకారం డిజిటల్ పట్టాదారు పాసుపుస్తకాలు చూపించాలని సవాల్ చేశారు. ఒకవేళ ఉన్నట్లయితే తాము దేనికైనా సిద్ధమని అన్నారు. కానీ అవస్తవాలను ప్రచారం చేస్తే ఎరుకల చిన్న సమ్మయ్య మీద న్యాయపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని తెలిపారు.

# చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

**: బండారి లక్ష్మారెడ్డి**



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి అని ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 38 వ వర్ధంతి సందర్భంగా ఉప్పల్ ఐ రోడ్ వద్ద ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కణిక మన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు సత్యా రాజ్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నెర్ధం భాస్కర్ గౌడ్,ఆకుల మహేందర్, అకిటి బాల్ రెడ్డి, పిల్లి నాగరాజు, ముదిగొండ జగన్,రాజవర్ధన్ గుప్తా,శేఖర్ మాస, ఇర్ఫన్డ్ ఖాన్,చింతల నర్సింహా రెడ్డి, కృష్ణ,పండ్ల కిషన్ గౌడ్, ముక్కల రామకృష్ణ,పంగ మహేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బూత్కురి నవీన్ గౌడ్,సుక్క కిరణ్,బద్దం జ్ఞానేశ్వర్, పంగ రాజు, రాజు లింగాయత్,జెట్ట కిషోర్, శ్రీనివాస్ రెడ్డి, ఉమేష్ సింగ్,కళ్యాణ్ సాయి,బందారం రామ్ గౌడ్,ఏమండ్ల రాంరెడ్డి, దర్శన్ గౌడ్, సుధాకర్, మరపాక సాయిలు, పొడిశెట్టి కృష్ణ, నరసింహా, ఆర్టిస్ట్ బాలు, కావున తెలంగాణ ఉద్యమ కారులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,యువజన సంఘాలు, కాలనీ అసోసియేష న్ నాయకులు,రజక సంఘాల నాయకులు, సబ్బండ వర్గాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల్ లో చాకలి ఐలమ్మ వర్ధంతి



జగిత్యాల (ప్రశ్న న్యూస్) రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ సామల? లావణ్య వేణు మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని రగిల్చిన అగ్నికణం ఐలమ్మ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రశేఖర్ నాయకులు కాటిపల్లి గంగారెడ్డి, మరిపెల్లి నారాయణ గౌడ్, ఆదిరెడ్డి, ఉత్కం సాయ గౌడ్, కొరిపల్లి స్వామి రెడ్డి, కొల్లూరు వేణు, నీరటి శ్రీనివాస్, డాక్టర్ రఘునాథ్, రజక సంఘం అధ్యక్షులు మాదాసు లక్ష్మీనరసయ్య ఓరగంటి కిషన్ మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ వర్ధంతి లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే



జగిత్యాల (ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణ చింత కుంట వద్ద తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి. తెలంగాణ తెగువకు చిరునామా, మహిళా లోకానికి స్ఫూర్థి చాకలి ఐలమ్మ వర్ధంతి సంధర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్ ,రజక సంఘం సభ్యులు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాన్ హెూల్స్ తెరిస్తే కేసులు పెడతాం

**: జెడ్ సి రవి కిరణ్**

**మాన్ హెూల్స్ తెరవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి**

**ప్రజలు ఎవరు మ్యాన్ హెూల్స్ తెరువ వద్దు**

**మెన్ హెూల్స్ తెరిచి ఉంటే వెంటనే జిహెచ్ఎంసి,**

**జలమండలికి సమాచారం ఇవ్వండి**



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) నార్త్ జోన్ పరిధిలోని రోడ్లపై, కాలనీలలో ఉన్న రౌండ్, నాలుగు మూలల మ్యాన్ హెూల్స్ ను కొంతమంది తెరిచి ఉంచడం ద్వారా వాటిలో పిల్లలు, పెద్దలు పడి మరణించే ప్రమాదం ఉంది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో ఎవరు మ్యాన్ హెూల్స్ తెరచి ఉంచారాదని సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మ్యాన్ హెూల్స్ ఎవరైనా తెరిచి పెడితే వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామన్నారు. మ్యాన్ హెూల్స్ వల్ల ఎవరికైనా ఇబ్బందులు ఏర్పడితే వెంటనే జిహెచ్ఎంసి, జలమండలి అధికారులకు ఫిర్యాదు చేయాలని కానీ కొంతమంది వర్షం నీరు వెళ్లడానికి మ్యాన్ హెూల్ తెరిచిపెట్టి వెళ్లిపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని సూచించారు. అధికారులు ప్రజలు వెంటనే తెరిచి ఉన్న మ్యాన్ హెూల్స్ ఎక్కడ ఉన్న మూసివేయాలని తెలిపారు.

# మా అన్న కండువా కప్పుకునేదెప్పుడు

**- చక్రం తిప్పేదెప్పుడు**

**- అయోమయంలో కోనేరు అనుచరులు**



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు కేసీఆర్ ను కలిసి వచ్చిన సంగతి తెలిసిందే. సీఎం కేసీఆర్ సమక్షంలో పార్టీ కండువా కప్పుకుంటా అని ఆయన చెప్పిన విషయం అందరికి విధితమే...గతంలో టీడీపీ, తాజాగా బీజేపీ జిల్లా అధ్యక్ష భాద్యతలు నిర్వహించిన కోనేరు సత్యనారాయణ (చిన్ని) ఎప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరుతారో అన్న ఆత్రుతలో ఆయన అనుచర వర్గం ఉంది. ఆయన ఎలాంటి బాధ్యతలు ఇవ్వనున్నారో అన్న విషయం తెలకముందే కొందరు ఆయనే కాబోయే కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి అంటుండగా కేవలం కోనేరు కుటుంబానికి ఉన్న ఓటు బ్యాంక్ కోసమే ఆయన్ని పార్టీలోకి తీసుకున్నారు తప్ప సీఎం ఆయనకు పార్టీలో ఎటువంటి ప్రాతినిధ్యం ఇవ్వరనే వాదన ఉంది.తుమ్మల ఎపిసోడ్ నేపథ్యంలో జిల్లాలో వ్యతిరేకత రాకుండా ఉండేలా గత 2 ఎన్నికల్లో వచ్చిన ఫలితాలు తారుమారు చేసేందుకు అవసరమైన ప్రతి మార్గాన్ని సీఎం క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మునుగోడు ఉపఎన్నికల్లో తమకు అండగా నిలిచి గెలుపుకు ఎంతో కృషి చేసిన కమ్యూనిస్ట్ లను ఉమ్మడి జిల్లాలో రెండు సీట్లు కావాలని డిమాండ్ చేయడంతో వారిని పక్కన పెట్టేసారు. ఈ క్రమంలో ఉమ్మడి జిల్లాలో గెలుపు కోసం అందరిని దగ్గరికి తీసుకుంటున్నారు.

## జాయినింగ్ ఎప్పుడు సార్?

బిఆర్ఎస్ లో కోనేరు చేరితే తమకు ఉపయోగం ఉంటుందని ఎన్నాళ్ళుగానో ఆయన వెనుక తిరుగుతున్న కార్యకర్తలు భావిస్తున్నారు. దళితబంధు, ఇళ్ల స్థలం విషయంలో తమకు ప్రాముఖ్యత దక్కిద్దేమో అన్నా ఆలోచనలో ఉన్నారు కానీ స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావుతో కోనేరుకు చాలా పెద్ద గ్యాప్ ఉన్నట్టు కనబడుతుంది. దీంతో మా నాయకుడు కండువా కప్పుకునేది ఎప్పుడు ఆయన వల్ల మాకు మేలు జరిగేది ఎప్పుడు అని కోనేరు అనుచరులు గంపెడాశాతో ఎదురు చూస్తున్నారు...

# ఐలమ్మ జీవితం మహిళా లోకానికి స్ఫూర్తిదాయకం



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని మెట్టుగూడ డివిజన్ లో బీజేపీ ఓబీసీ మోర్చా ఎంబీసీ సెల్ రాష్ట్ర కో కన్వీనర్, తెలంగాణ రాష్ట్ర రజక మహిళా సంఘం అధ్యక్షురాలు మల్లేశ్వరపు రాజేశ్వరి ఆధ్వర్యంలో వీరనారి చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి హాజరయి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ నిరంకుశ నిజాం పాలనకు వ్యతిరేకంగా రజాకార్ల రాక్షస చర్యలకు వ్యతిరేకంగా బరిగీసి కొట్లాడిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అలుపెరుగని పోరాటం చేసి తన భూమిలో పండించిన పంటలు సాధించడమే కాకుండా ఇంకా పది మందికి సహాయం చేయాలన్న ఆలోచనతో తన ఇల్లు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కార్యాలయంగా మార్చి మడమ తిప్పని పోరాటం చేసి చరిత్రపుటల్లో చెరగని ముద్ర వేసుకున్న వీర వనిత చాకలి ఐలమ్మ యావత్ తెలంగాణ మహిళా లోకానికి ఆదర్శం అని తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ ఐలమ్మ చరిత్ర పేరు చెప్పుకొని ఉద్యమ సమయంలో ఐలమ్మ పేరు వాడుకొని ఈనాటి తెలంగాణ ఉద్యమకారులలో స్ఫూర్తిని నింపిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత మాత్రం ఐలమ్మను విస్మరించడం బాధాకరమని ఇప్పటికైనా రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంకుబండుపై ఐలమ్మ విగ్రహాన్ని నెలకొల్పి ఉమ్మడి వరంగల్ జిల్లా లో ఏదో ఒక జిల్లాకు చాకలి ఐలమ్మ పేరు పెట్టాలని డిమాండ్ చేశారు. ఐలమ్మ వర్ధంతి ని రాష్ట్ర ప్రభుత్వము అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించి నిర్లక్ష్యం చేసిందన్నారు.ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాల్లో చేర్చి విద్యార్థులకు పాఠ్యఅంశంగా బోధించాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలోమెట్టుగూడ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్, కనకట్ల హరి, నీలం శ్రీనివాస్, ప్రకాష్ గౌడ్, కన్నభిరామ్, రాజేష్ ముదిరాజ్, గణేష్, శ్రీనివాస్, సరోజ, నాగలక్ష్మి, శిరీషా, సత్యమ్మ, తెలంగాణా రాష్ట్ర రజక సంఘం మహిళా ప్రధాన కార్యదర్శి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# తలసాని సెక్యూరిటీ వానలో విధులు, ఏఎంసీ సిబ్బంది జాడేది






కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బిఆర్.అఃబేద్కర్ కూరగాయల మార్కెట్లో సమస్యాత్మకంగా మారిన ట్రాఫిక్ జామ్ సమస్య అందరికీ తెలిసిందే.నిత్యం అష్టాద్రిగబంధం లో ఇరుక్కుపోయే రథచక్రాలు గురించి ప్రస్తావించడం ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిది.గత నెల నూతన సెక్యూరిటీ సిబ్బంది ని టెండర్ ద్వారా నియమించిన కమిటీ,అధికారులు.లక్ష నలభైఏడు వేల రూపాయలకు కైవసం చేసుకున్న హ్యూమన్ సెక్యూరిటీ సంస్థ.సంవత్సరం పాటు టెండర్ లో విధులు నిర్వహిస్తామని అగ్రిమెంట్ లో సంతకాలు చేశారు.ఇదంతా బాగుంది కానీ కొత్తఅసోసియేషన్ ఏర్పాటు అయిన తర్వాత తలసాని శంకర్ యాదవ్ తనదైన శైలిలమార్పు తీసుకురావాలని పదిమంది తోకూడిన సెక్యూరిటీ సిబ్బంది నియార్డు అధికారులకు సెప్టెంబర్ నాల్గో తారీఖున అప్పజెప్పారు.ప్రతి నెలా పదిమందికి లక్షా యాభై వేల రూపాయలు అసోసియేషన్ ద్వారా గౌరవవేతనం అందజేస్తామని సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సోమదేవేందరెడ్డి తెలిపారు.ఇంతవరకు బాగుంది కానీ యార్డు అధికారులు పాలకమండలి ఏర్పాటు చేసిన సెక్యూరిటీ సిబ్బంది 10/9/2023 నా ఆదివారం అనుకోకుండా విధులు బహిష్కరించారు, లేదా సిబ్బంది మొత్తానికి విధులకు గైర్హాజరయ్యారా అర్థం కావడంలేదు.నిన్న ఆదివారం అదిగాకవర్షం పడటంతో బోయిన్పల్లి మార్కెట్లో వ్యాపారం అంతంత మాత్రంగానే గోనసాగడం, రద్దీ లేకుండా ఉండడం, పెద్ద ప్రమాదమే తప్పింది అనుకోవచ్చు . అసలు బోయిన్పల్లి మార్కెట్లోనుంచి, ప్రతి ఆదివారం ఓ సుపరైజర్ విధులు నిర్వహిస్తారు.నిన్న ఆదివారం ఎవరువిధుల్లో ఉన్నారో ఉన్నత అధికారులకు తెలుసు ,ఆయన వేంటనే మార్కెట్ కార్యదర్శి కి సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ఉన్నకూడా ఆయన మార్చి నిన్న ఆదివారం మధ్యాహ్నం 12:25 నిమిషాలకే విధులు పూర్తి చేసుకొని వెళ్లిపోయారు.అంటే యార్డులో ఏం జరుగుతుందోఎవరికైనా సమాచారం ఉందా?తెలంగాణ వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఇచ్చిన టెండర్ ద్వారా సొంత చేసుకున్న సెక్యూరిటీ టెండర్ని మధ్యలో వదిలేసి వెళ్లిపోయాడు కాంట్రాక్టర్ అంటే యార్డు అధికారులపై ఎంత నమ్మకం ఉందో ఆలోచిస్తేనే భయపడాల్సిన దుస్థితి నెలకొంది.యార్డులో పర్మినెంట్ సిబ్బందికి, సెక్యూరిటీ కాంట్రాక్టుఉన్న అవినాభావ సంబంధం విడదీయరానిది.ప్రతి ఆదివారం యార్డు కార్యాలయానికి సెలవు, సూపర్వేజర్ మాత్రమేవిధులు నిర్వహిస్తారు.కానీ నిన్న జరిగిన తప్పిదం సోమవారం పాలకమండలి చైర పర్సెన్ రాగిరి హారిక,ఉన్నత శ్రేణి అధికారి ఎం.వెంకన్న ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.ఏదేమైనా నూతనంగా కొలువు తీరిన సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు ఏర్పాటు చేసిన సెక్యూరిటీ నిన్న ఆదివారం బోయిన్పల్లి మార్కెట్ని కాపాడింది అంటే అతిశయోక్తిలేదు.ఇక్కడ యార్డు టెండర్ ద్వారా సొంత చేసుకున్న సెక్యూరిటీకాంట్రాక్టు చేతులు ఎత్తి వేస్తే,అసోసియేషన్ ఏర్పాటు చేసిన సెక్యూరిటీ సిబ్బంది గౌరవం నిలబెట్టింది దటీజ్ తలసాని శంకర్యాదవ్. ఇప్పటికైనా బోయిన్పల్లిమార్కెట్ యార్డు అధికారులు పాలకమండలి కళ్లు తెరిచి వాస్తవాలు తెలుసుకుంటే బాగుంటుందనిమార్కెట్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.అదే అమావాస్య ముందు “డబుల్ మార్కెట్తో ట్రబుల్స్ ఎలా ఉంటాయో “చెప్పనవసరం లేదు.ఈరోజుమార్కెట్లో సెక్యూరిటీ విధులకు గైర్హాజరయ్యారు . దానిలో పన్నెండు మంది సెక్యూరిటీ సిబ్బంది విధులకు రాకపోవడంయార్డు అధికారులకు సమాచారం ఉందా? ఉంటే అందరికీ ఒకేసారి సెలవు తీసుకోవడం పలు అనుమానాలకు దారి తీస్తోంది.గడిచిన ఇరవై రెండు ఏళ్ల బోయిన్పల్లి మార్కెట్ యార్డు లో గతంలో ఎన్నడూ లేనివిధంగా నిన్న ఆదివారం ఒకేసారి సెక్యూరిటీ సిబ్బంది సెలవులోఉండడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది.అసలు బోయిన్పల్లి మార్కెట్లో కార్యదర్శి నుంచి ఓస్థాయి అధికారులు ఆయా రాంగయా రాం అన్నట్టు విధులు నిర్వహిస్తున్నారు.

అందుకే పరిస్థితి ఇంత దారునంగా ఉంది.ఏదేమైనా బోయిన్పల్లి మార్కెట్ని ఆ భగవంతుడే కాపాడాలి.




# దళారులకు ఆదాయం తెస్తున్న దళితబంధు

**- ఎమ్మెల్యే పేరిట వసూళ్లు**
**- ముందు డబ్బులు ఇవ్వకపోతే తర్వాత ఫిఫ్టీ ఫిఫ్టీ అంటూ బేరసారాలు**

**భద్రాద్రి బ్యూరో (ప్రశ్న న్యూస్)** దళిత బందు పథకం రావాలంటే ఎమ్మెల్యే కు 2 లక్షలు నాకు 1 లక్ష ఇవ్వాల్సిందే లేకుంటే మీ పేర్లు ఫైనల్ చేయడం కష్టం అంటూ దళిత బందు కు అప్లై చేసిన వాళ్ళను కలుస్తున్నారు కొందరు స్థానిక ప్రజాప్రతినిధులు. 10 లక్షలు పూర్తి మాఫీ వస్తుంటే 3 కూడ ఇవ్వలేరా అంటూ ఏ మాత్రం సిగ్గు లేకుండా పేద దళితులను అయోమయంలోకి నెట్టేస్తున్నారు. దళిత బందు పథకంలో ఎమ్మెల్యేల చేతివాటం గురించి సాక్షాత్తు సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా వార్నింగ్ ఇచ్చిన కూడ కొందరి తీరు ఏ మాత్రం మారడం లేదు.దళితుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసు కొచ్చిన దళితబంధు పథకం ఎమ్మెల్యేకు, ఆయన అనుచరులకు లాభసాటి వ్యాపారంగా మారిందనే ఆరోపణలు వస్తున్నాయి. గత వారం రోజులుగా కొందరు ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే పేరు చెప్పి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. సొంత పార్టీ వారికే కాక విపక్షాల వారికి కూడ ఈ బంపర్ ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం. ముందస్తుగా డబ్బులు ఇవ్వకుంటే దళితబంధు రాదని దళితును భయానికి గురిచేస్తున్నారని వినికిడి. దళితుల ఆర్థిక భరోసా కోసం తెచ్చిన దళితబంధు పథకంలో వసూళ్లకు సంబందించిన వ్యవహారంపై ఎమ్మెల్యే నేరుగా స్పందిస్తే గాని నిజాలు బయటకు రావు.

దళితబంధు పథకాన్ని అర్హులైన వారికే ఇస్తున్నప్పటికీ వారి వద్ద నుండి నాయకులు పొందే కమిషన్ కొన్నిచోట్ల 2 లక్షలు ఉండగా, మరికొన్ని చోట్ల 3 లక్షల వరకు ఉన్నట్టు సమాచారం. ఒకవేళ ఇప్పుడు మీరు డబ్బులు ఇవ్వలేకపోతే దళితబంధు వచ్చిన తర్వాత 5 లక్షలు ఇస్తామంటే, దానికి తగ్గట్టు మీరు మా దగ్గర అప్పు ఉన్నట్టు బాండ్ పేపర్ రాసివ్వండి అంటూ క్షేత్ర స్థాయిలో ఎంక్వరీ అయినా వారి వద్ద ప్రతిపాదన పెట్టినట్టు కుడా ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రతిపాదన బాగున్నప్పటికీ తమకు దళితబంధు రాకపోతే ఈ 5 లక్షల బాండ్ పేపర్ వల్ల కొత్త సమస్యలు వస్తాయేమో అన్న భయాందోళన వారిని వెంటాడుతుంది.

### దళిత బంధు అంత సులువుగా వస్తుందా...

10 లక్షలు ఊరికే వస్తాయా అందరూ ఉన్న మీరు మన వాళ్ళు అనే ఎమ్మెల్యే కు చెప్పి మీకు దళిత బంధు ఇప్పిస్తున్నాం 2లక్షలు ఇచ్చిన 8 మిగులుతాయి కదా లిస్ట్ రెడీగా ఉంది మీరు చెప్పిన దాన్ని బట్టి ఎమ్మెల్యేకు చెబుతాం అంటు కొందరు ప్రజాప్రతినిధులు అంటున్నారట?

## సీఎం చెప్పినా అంతే..

అసెంబ్లీలో సీఎం చెప్పిన విషయాన్ని చూసి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతి ఇంత ఉందా అనుకున్నారు మన ప్రజలు... కానీ ప్రస్తుతం దళిత బంధు సినిమా ఏకంగా బ్లాక్ బస్టర్ హిట్టు బొమ్మ అనే టాక్ నడుస్తుంది. అప్పుడు నియోజకవర్గంలో కేవలం 100 మందికి మాత్రమే దళిత బంధు ఇచ్చారు ప్రస్తుతం 1100 మంది లబ్ధిదారులకు దళిత బంధు ఇవ్వనున్న విషయం అందరికి తెలిసిందే.

ఒక్కో లబ్ధిదారుడి నుండి కనీసం 1 లక్ష తీసుకున్న కూడ ఈ ఎన్నికల్లో జేబు నుండి రూపాయి బయటకు తీయాల్సిన అవసరం ఉండదని కొందరు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి దళిత బంధు ఎంపిక ప్రక్రియ పూర్తిగా స్థానిక రాజకీయ నేతల చేతుల్లోకి వెళ్లిపోయింది. అర్హులైన నిరుపేదలున్నా పట్టించుకోని అధికారులు , పాలకుల తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. మొదటి విడత దళిత బంధు పంపిణీలో అనేక అక్రమాలు జరిగాయని దళిత నాయకులు ప్రెస్ మీట్ పెట్టి ఏకంగా జిల్లా కలెక్టర్ పై కూడ ఆరోపణలు చేశారు.

# మక్తల్ బీఆర్ఎస్ అభ్యర్థిపై తీవ్ర వ్యతిరేకత

**- ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిపై నిరసన సెగలు**
**- టిక్కెట్ ఇవ్వొద్దని బీఆర్ఎస్ శ్రేణుల డిమాండ్**
**- అభ్యర్థిని మార్చే అవకాశం ఉందంటున్న బీఆర్ఎస్ వర్గాలు**
**- నియోజవర్గం వ్యాప్తంగా ఎక్కడ చూసినా అసంతృప్తి, నిరసనలే**
**- ఇసుక కాంట్రాక్టులు, రియల్ మాఫియాగా ఎమ్మెల్యేగా చిట్టెంకు పేరు**

**మక్తల్ ( ప్రశ్న న్యూస్ )** మక్తల్ నియోజకవర్గంపై బీఆర్ఎస్ హైకమాండ్ పునరాలోచనలో పడ్డట్లు తెలుస్తోంది. ఈ మేరకు ప్రస్తుత ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, అవినీతిపరుడని, ప్రజా వనరులను దోపిడీ చేస్తున్నారని జనం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఓ వైపు పార్టీ కార్యకర్తలతో పాటు మరోవైపు నియోజకవర్గ ప్రజలు రామ్మోహన్ రెడ్డిపై అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన అభ్యర్థిత్వాన్ని రద్దు చేయాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే నిఖార్సైన ఉద్యమకారులున్నారని, వారిలో ఎవరికో ఒకరికి టిక్కెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. ఒకవేళ బలవంతంగా ఆయనకే పార్టీ బీఫామ్ ఇస్తే, తాము ఎట్టిపరిస్థితుల్లో చిట్టెంకు సహకరించమని గులాబీ శ్రేణులు తెల్చి చెబుతున్నారు. మక్తల్ కు నీతీ నిజాయితీతో ప్రజలను రక్షించుకునేవాడే ఎమ్మెల్యేగా రావాలని బలంగా కోరుకుంటున్నారు.

### కొత్త అభ్యర్థిగా 29 ఏళ్ల యువకుడు శివంత్ రెడ్డి పేరు పునర్ ఆలోచనలో అధిష్టానం.

తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ సామాజిక సేవకుడు శివంత్ రెడ్డి పేరు మక్తల్ అభ్యర్థిగా తెరపైకి వచ్చింది. మక్తల్ నియోజకవర్గం లో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని భావిస్తున్న బీఆర్ఎస్ అధిష్టానం.ఈ క్రమంలోనే ఆయన అభ్యర్థిత్వానికే గులాబీ క్యాడర్ మొగ్గు చూపుతోంది. అధిక శాతం ప్రజలు సైతం శివంత్ రెడ్డి వైపే చూస్తున్నట్లు తెలుస్తోంది. టీఆర్ఎస్ ఉద్యమ పార్టీగా ఉన్నప్పుడు, తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిన సమయంలో శివంత్ రెడ్డి ప్రత్యేక రాష్ట్రం కోసం అహర్నిషలు శ్రమించిన పేరు సంపాదించారు. 2009 నుంచి పార్టీ కోసం, తెలంగాణ కోసం కష్టపడ్డ శివంత్ రెడ్డి, మక్తల్ లో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసినట్లు ఇప్పటికీ అక్కడి ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. కేటీఆర్ మరియు మరియు బీఆర్ఎస్ లోని కొందరి ముఖ్య నాయకులతో శివంత్ సానిహిత్యంగా ఉన్నటు సమాచారం.

### చిట్టెం కాంగ్రెస్ టూ బీఆర్ఎస్

మక్తల్ ఎమ్మెల్యేగా ఉన్న చిట్టెం నర్సిరెడ్డి, 2005, ఆగస్టు 15న నక్సలైట్ల కాల్పుల్లో మరణించారు. 2005లో జరిగిన ఉప ఎన్నికలో నర్సిరెడ్డి కుమారుడు చిట్టెం రామ్మోహన్ రెడ్డి కాంగ్రెస్ తరపున సానుబూతి ఓట్లతో మక్తల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచాడు.

### 2016లో బీఆర్ఎస్ కండువా కప్పుకున్న చిట్టెం

2009లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయిన చిట్టెం, 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా టీఆర్ఎస్ అభ్యర్థి ఎల్కోటి ఎల్లారెడ్డిపై 10 వేల ఓట్ల మెజారిటీతో గెలిచాడు. అనంతరం 2016లో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ క్రమంలో 2018లో జరిగిన ముందస్తు ఎన్నికల్లో భాగంగా టీఆర్ఎస్ అభ్యర్థిగా స్వతంత్ర అభ్యర్థి జలందర్ రెడ్డిపై 48,315 ఓట్ల ఆధిక్యతతో విజయం సాధించాడు. అయితే 2023లో పార్టీ అధినేత కేసీఆర్ మరోసారి చిట్టెంకే టిక్కెట్ ఇవ్వడంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే ఇసుక కాంట్రాక్టులు, భూ దందాలు, అక్రమ వ్యాపారాలు, వైన్స్ దందాలు లాంటివి చేస్తూ ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్నాడు.


### గులాబీ బాస్, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ లకు విజ్ఞప్తి

మక్తల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చిట్టెం రామ్మోహన్ రెడ్డికి బదులుగా ఉద్యమకారుడు శివంత్ రెడ్డికే జనం మొగ్గుచూపుతున్నారు. మక్తల్ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిగా శివంత్ గుర్తింపు పొందారు. ఇప్పటికే జనం మనసు గెల్చుకున్న శివంత్ రెడ్డికి పార్టీ టిక్కెట్ ఇవ్వాలని, తాము తప్పక గెలిపించుకుంటామని లోకల్ లీడర్లు, కార్యకర్తలు అంటున్నారు. క్యాడర్, ప్రజల మనోభావాలను కాదని చిట్టెంకు టిక్కెట్ ఇస్తే మక్తల్ లో బీఆర్ఎస్ పార్టీ ఉండదని జోస్యం చెప్పారు. ఈ క్రమంలోనే పార్టీ అధ్యక్షుడు కేసీఆర్, మంత్రి కేటీఆర్ లకు తేల్చిచెప్పారు. అభ్యర్థి మార్పుపై త్వరలోనే నిర్ణయం ప్రకటించాలని కార్యకర్తలు డిమాండ్ చేస్తుండటం గమనార్హం.

## సీఎం చెప్పినా అంతే..

అసెంబ్లీలో సీఎం చెప్పిన విషయాన్ని చూసి బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అవినీతి ఇంత ఉందా అనుకున్నారు మన ప్రజలు... కానీ ప్రస్తుతం దళిత బంధు సినిమా ఏకంగా బ్లాక్ బస్టర్ హిట్టు బొమ్మ అనే టాక్ నడుస్తుంది. అప్పుడు నియోజకవర్గంలో కేవలం 100 మందికి మాత్రమే దళిత బంధు ఇచ్చారు ప్రస్తుతం 1100 మంది లబ్ధిదారులకు దళిత బంధు ఇవ్వనున్న విషయం అందరికి తెలిసిందే. ఒక్కో లబ్ధిదారుడి నుండి కనీసం 1 లక్ష తీసుకున్న కూడ ఈ ఎన్నికల్లో జేబు నుండి రూపాయి బయటకు తీయాల్సిన అవసరం ఉండదని కొందరు ఆరోపిస్తున్నారు. వాస్తవానికి దళిత బంధు ఎంపిక ప్రక్రియ పూర్తిగా స్థానిక రాజకీయ నేతల చేతుల్లోకి వెళ్లిపోయింది. అర్హులైన నిరుపేదలున్నా పట్టించుకోని అధికారులు , పాలకుల తీరుపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. మొదటి విడత దళిత బంధు పంపిణీలో అనేక అక్రమాలు జరిగాయని దళిత నాయకులు ప్రెస్ మీట్ పెట్టి ఏకంగా జిల్లా కలెక్టర్ పై కూడ ఆరోపణలు చేశారు.

## ఇవి మామూలు టొమాటోలు కావు.. బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



టొమాటోలు సహజసిద్ధంగానే కొన్ని పోషకాలను కలిగి ఉంటాయి. టొమాటోల్లోని పోషకాలు మరింత సమర్థంగా పనిచేసేలా బ్రిటిష్ శాస్త్రవేత్తలు జన్యుమార్పిడి ద్వారా రూపొందించారు. జన్యుమార్పిడి ద్వారా పండించిన ఈ టొమాటోలను వారు 'సూపర్ టొమాటోలు' అని అంటున్నారు.ఈ సూపర్ టొమాటోల విశేషమేమిటంటే, వీటిలో కోడిగుడ్ల కంటే రెట్టింపు స్థాయిలో విటమిన్ డి3 ఉంటుంది. సాధారణ టొమాటోల్లో ఉండే 'ప్రో విటమిన్' కొంత కొలెస్ట్రాల్‌గా రూపాంతరం చెందుతుంది. 'సీఆర్ఐఎస్‌పీఆర్' అనే జీన్ ఎడిటింగ్ పద్ధతిలో, 'ప్రో విటమిన్' కొలెస్ట్రాల్‌గా రూపాంతరం చెందేలా చేసే జన్యువులో మార్పు తీసుకొచ్చారు. ఫలితంగా 'ప్రోవిటమిన్' మరింత విటమిన్ డి3గా మారేలా చేశారు. నార్విచ్‌లోని జాన్ ఇన్నెస్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తలు ఈ అద్భుతాన్ని సాధించారు.విటమిన్ డి3 పుష్కలంగా ఉండే ఈ టొమాటోలు డెమెన్షియా, పార్కిన్‌సన్, కేన్సర్ వంటి వ్యాధులను సమర్థంగా నివారించగలవని వారు చెబుతున్నారు.

# సెక్యూరిటీ గార్డులకు నో సెక్యూరిటీ

**- చాలీచాలని జీతాలతో నెట్టుకొస్తున్న సెక్యూరిటీ గార్డులు సెక్యూరిటీ గార్డుల జీతాలను సగం దొబ్బేస్తున్న ఏజెన్సీలు**
**- ఈఎస్ఐ, పీఎఫ్ ఇచ్చే ప్రసక్తే లేదు**



"కొద్దిగా లావుపాటి శరీరం, బూడిదరంగు యూనిఫామ్, ముఖంలో కాసింత గాంభీర్యం, నింపుకుని అనుమతి లేనిదే చీమ అయినా లోనికి దూరనిచ్చేది లేదంటూ భీష్మించుకున్నట్టు కనిపించే పట్టుదల, కోట్లాది ఆస్తులను, నిత్యం కంటికి రెప్పలా కాపాడుతూ ప్రాణాలనైనా ఫణంగా పెట్టి యజమానుల ధన, మాన, ప్రాణాలకు భద్రత నిచ్చే కాపలాదారులు చాలీచాలని వేతనాలతో బతుకు బండి లాగుతున్నారు. కంటికి రెప్పలా కాపాడే సెక్యూరిటీ మెన్ లకు జీవితాలు మాత్రం చాలా తక్కువ పని చేసిన కంపెనీ ఇచ్చిన వేతనంలోన్నట్టు చెబుతున్నారు. ఉద్యోగం ఇచ్చిన సంస్థలే సగం తన్నుక పోతున్నాయి. సెక్యూరిటీ గార్డుల బతుకు పోరాటంపై "ప్రజా ప్రశ్న" ప్రత్యేక కథనం"



**శేరిలింగంపల్లి(ప్రశ్న న్యూస్)** దేశ నలుమూలల నుంచే కాకుండా నేపాల్ వంటి దేశాల నుంచి పొట్ట చేత పట్టుకుని నగరానికి వచ్చే సెక్యూరిటీ గార్డులు గుప్పెడు మెతుకుల కోసం పడరాని పాట్లు పడుతున్నారు. ఎక్కువ శాతం గ్రామీణ నవ యువకులు, రిటైర్ అయిన వారే ఈ ఉద్యోగాలు చేరుతుండటం గమనార్హం. నగరవ్యాప్తంగా గచ్చిబౌలి, మాదాపూర్, కొండాపూర్, హైటెక్ సిటీలలోని హెూటల్, షాపింగ్ కాంప్లెక్సు, భవన సముదాయాలు,ఆస్పత్రులు, విద్యా సంస్థలు. వాణిజ్య కేంద్రాల్లో కనిపించే వందలాది మంది సెక్యూరిటీ గార్డులు జీవితాలను తరచి చూస్తే ఎన్నో ఆకలి కేకలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ సెక్టార్ లో పనిచేసే సెక్యూరిటీ గార్డు ఉద్యోగం చాలా కుటుంబాల కడుపు నింపుతుంది. ఉన్నత విద్యాభ్యాసం చేసిన ఉద్యోగాల వేటలో తిరుగు తున్నవారి కంటే ఈ ఉద్యోగం కోసం ప్రయత్నిస్తున్న వారు తొందరగా విజయం సాధిస్తున్నారు. బతుకు తెరువు కోసం గ్రామీణ ప్రాంతాల నుంచి నగరానికి వలస వచ్చిన చాలామంది యువకులు ఈ ఉద్యోగాల్లో చేరి పోతున్నారు. ఎందుకంటే ఈ ఉద్యోగాలకు ఉన్నత విద్య డిగ్రీలు అవసరం లేదు కేవలం పదో తరగతి చదివి ఉండి దేహదారుఢ్యం, తెలివితేటలు ఉంటే చాలు. చాలా మంది యువకులు ఈ సెక్యూరిటీ ఉద్యోగాల్లో స్థిరపడిపోయారు.

### యువకులు వృద్ధులే అధికం..

సెక్యూరిటీ ఉద్యోగాల్లో చాలామంది 20 నుంచి 25 సంవత్సరాల లోపు నవ యువకులు,50 ఏళ్లు దాటిన వృద్ధులు కూడా కనిపిస్తుంటారు.పోటీ ప్రపంచంలోని తక్కువ చదువుకున్న వారికి ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఉద్యోగం ఇదే కాబట్టి యువకులు దీనిలో చేరిపోతున్నారు.ఇక రిటైర్మెంట్ తర్వాత వయసుమళ్లిన వారు ఇంటి దగ్గర ఊరికే కూర్చోకుండా ఈ ఉద్యోగాల పై ఆసక్తి చూపిస్తున్నారు. అంతేగాక వచ్చిన ఆ కొద్ది డబ్బులు ఇంటి అవసరాలకు పనికొస్తాయని ఆలోచనలు దీనిలో చేరుతున్నట్టు చెబుతున్నారు.

### వేతనాల్లో సగం దోపిడీ..

నగరంలో సుమారు 10 వేలకు పైగా సెక్యూరిటీ ఏజెన్సీలు ఉన్నాయి. బంజారా హిల్స్, జూబ్లీహిల్స్ , మాదాపూర్, గచ్చిబౌలి, దిల్ సుఖ్ నగర్, విద్యా నగర్, తార్నాక, సనత్ నగర్, అమీర్ పేట్, అబిడ్స్ తదితర ప్రాంతాల్లో చాలా సెక్యూరిటీ ఏజెన్సీలు ఉన్నాయి. ప్రస్తుతం చాలా కంపెనీలు ఉద్యోగ ప్రకటనలు ఇచ్చి అభ్యర్థులను ఎంపిక చేసుకునేందుకు ఆసక్తి చూపడంలేదు. అంతేగాక కంపెనీకి రక్షణగా ఉండేది కూడా పూర్తిగా బాధ్యత వహించే వ్యక్తులను ఎంపిక చేసుకోవడంలో తలెత్తే ఇబ్బందులను ఎదుర్కొనే సమయం లేకుండా కన్సల్టెంట్ లను ఆశ్రయిస్తున్నారు.ఆయా కన్సల్టెంట్ సంస్థలకు తమకు అభ్యర్థుల సంఖ్యను చెబితే చాలు వెంటనే కావలసినంత మందిని అక్కడికి పంపిస్తున్నాయి. వారి జీత భత్యాలు బాధ్యత,అంతా సంబంధిత కన్సల్టెన్సీల వారే చూసుకోవడం జరుగుతున్నది. నెల నెల వారి జీతభత్యాలు అన్నింటిని కన్సల్టెన్సీల వారికే సంస్థలు చెల్లిస్తున్నాయి. వీటిలో నుంచి అభ్యర్థులకు జీతభత్యాలను సమర్పిస్తారు. దీన్నిబట్టి రక్షణగా ఉండటం మినహా ఈ సెక్యూరిటీ మెన్ లకు కంపెనీతో ప్రత్యక్షంగా ఎటువంటి సంబంధం ఉండదని స్పష్టం అవుతోంది. తాము పనిచేస్తున్న కంపెనీ అసలు తమకు ఎంత జీత భత్యం చెల్లిస్తుందని విషయం వారికి తెలియక పోవడం, ఈఎస్ఐ, పిఎఫ్ ఇవ్వకపోవడం గమనార్థం. దీనివల్ల వీరి జీతభత్యాలు




### ఏజెన్సీల్లో దోపిడీపై ప్రభుత్వం దృష్టి సారించాలి..

సెక్యూరిటీ గార్డుల జీతభత్యాల చెల్లింపు, ఈఎస్ఐ, పిఎఫ్ విషయంలో ఏజెన్సీలో చాలా దోపిడీ చేస్తున్నారు. కష్టానికి తగ్గట్టుగా ప్రతిఫలం రావడం లేదు. సగం జీతం దోపిడీతో వచ్చేజీతం సరిపోక నానా తంటాలు పడుతున్నాం. సెక్యూరిటీ ఏజెన్సీ దోపిడీపై ప్రభుత్వం దృష్టి సాధించి తగిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలి, పండరినత్ గచ్చిబౌలి స్టేడియం సెక్యూరిటీ గార్డ్ కోరారు.

జీతంలో సగం అద్దెకే సరిపోతుంది.దాంతో పిల్లలకు చదువు,భోజనం, ఇతర అవసరాలకు ఖర్చవుతాయి. నెల మధ్యలోనే ఉన్న డబ్బులు అయిపోతాయి.15 రోజులపాటు అప్పులతోనే సరి పెట్టుకుంటాం.ఈ ఉద్యోగం మానేస్తే మరొకటి దొరుకుతుందో లేదో అనే అనుమానం.అందుకే ఏజెన్సీ నిర్వాహకులు జీతాలు పెంచిన పెంచక పోయినా సెక్యూరిటీ గార్డులుగా కాలం వెళ్లదీస్తున్నాం.

**- శంకర్ రవి, మెయిన్ గేట్ సెక్యూరిటీ గార్డ్.**

# హైదరాబాదీలకు రూ.100 కోట్లతో ఇళ్లకు రిపేర్లు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరవాసులకు మంత్రి కేటీఆర్ శుభవార్త వినిపించారు. ఇప్పటికే లక్ష డబుల్ బెడ్ రూం ఇళ్ల పంపిణీ ప్రకటనతో పేదలకు గుడ్ న్యూస్ వినిపించిన కేటీఆర్ ఇప్పటికే ఇండ్లు కలిగి ఉన్న కొందరు పేదలకు మరో శుభవార్త వినిపించారు. గతంలో జేఎన్ఎన్యుఆర్ఎం, వాంబే పథకాల కింద పేదలకు అందించిన ఇండ్లు దెబ్బతింటుండటంతో వాటి మరమ్మతుల కోసం కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. ఆ ఇండ్ల రిపేర్ల కోసం ప్రభుత్వం తరఫున 100 కోట్ల రూపాయలను కేటాయిస్తున్నట్టు ప్రకటించారు. హెచ్ఎండీఏ అందించే రూ.100 కోట్ల నిధులతో జీహెచ్ఎంసీ ఈ మరమ్మతు కార్యక్రమాలను పూర్తిచేస్తుందని స్పష్టం చేశారు.మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో జీహెచ్ఎంసీ పరిధిలోని పలువురు ఎమ్మెల్యేలు ఈ ఇండ్ల అంశాన్ని ప్రస్తావించారు. పేదలు నివసించే ఈ కాలనీల్లోని ఇళ్ల పరిస్థితి అధ్వానంగా మారిందని వాటిని రిపేర్ చేసుకునే పరిస్థితుల్లో వాళ్లు లేరని తెలిపారు. వాళ్లకు ప్రభుత్వమే అవసరమైన నిధులు కేటాయించి రిపేర్ చేయిస్తే బాగుంటుందని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేల విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారు మంత్రి కేటీఆర్. జీహెచ్ఎంసీ పరిధిలో డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 9100 కోట్లు వెచ్చించి, పేదలకు ఉచితంగా అందిస్తున్నామని అలాంటిది కొన్ని నిధులతో వేల సంఖ్యలో పేదలకు లబ్ధి చేకూరుతుందంటే ఏమాత్రం వెనకాడదని తెలిపారు. వెంటనే ఈ అంశాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి రూ.100 కోట్ల నిధులను కేటాయించనున్నట్టు తెలిపారు. నగరంలో జంగంమెట్, బండ్లగూడ వంటి పలు ప్రాంతాల్లో జేఎన్ఎన్యుఆర్ఎం, వాంబే కాలనీలు ఉన్నాయి. ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లు దెబ్బతింటున్నాయి. కాగా ఈ ఇళ్లకు వెంటనే మరమ్మతులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కాగా మంత్రి కేటీఆర్ చేసిన కీలక ప్రకటనతో ఆయా కాలనీల్లో ఉన్న పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# చంద్రబాబుకు రిమాండ్

కాగా, చంద్రబాబు పిటిషన్ తిరస్కరణకు గురైన నేపథ్యంలో, ఆయనను అధికారులు ఏసీబీ కోర్టు నుంచి రాజమండ్రి జైలుకు తరలిస్తున్నారు. చంద్రబాబును ఆయన సొంత కాన్వాయ్ లోనే తరలిస్తున్నారు. తెలుగుదేశం అధినేతను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించనున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని పటిష్ఠ చర్యలు తీసుకున్నారు. హౌస్ అరెస్ట్‌లో ఉంచాలని జైలులో అన్ని సదుపాయాలు ఉన్న గదిని కేటా యించాలని చంద్రబాబు తరఫు న్యాయవాది వేసిన పిటిషన్లను టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు రిమాండ్ ను హౌస్ అరెస్ట్ గా మార్చేందుకు ఏసీబీ కోర్టు అంగీకరించలేదు. అయితే రాజమండ్రి జైలులో చంద్రబాబుకు ప్రత్యేక గది కేటాయించాలని ఆదేశించింది. జైలులో చంద్రబాబుకు ప్రత్యేక వసతులు కల్పించాలని స్పష్టం చేసింది.

చంద్రబాబు మాజీ సీఎం, ప్రతిపక్ష నేత కావడంతో ఆయనకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్న ఆయన న్యాయవాదుల విజ్ఞప్తికి ఏసీబీ కోర్టు సమ్మతి తెలిపింది. చంద్రబాబుకు అవసరమైన ఔషధాలు, వైద్య చికిత్స అందించాలని ఆదేశించింది. చంద్రబాబుకు ఇంటి నుంచి ప్రత్యేక ఆహారం తీసుకువచ్చేందుకు అనుమతించాలని రాజమండ్రి జైలు అధికారులకు నిర్దేశించింది.తీర్పు తమకు అనుకూలంగా వస్తుందని భావించిన టీడీపీ శ్రేణులు నిరుత్సాహానికి లోనయ్యారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ కేసులో ప్రాథమిక ఆధారాలతోనే చంద్రబాబును అరెస్టు చేసినట్లు ఏపీ సిఐడి వాదనలతో ఏసీబీ కోర్టు ఏకీభవించింది. గవర్నర్ అనుమతితో అరెస్ట్ చేయాలన్న వాదనలను సైతం కోర్టు కొట్టిపారేసింది. చంద్రబాబుకు రిమాండ్ అని తీర్పు రాగానే విజయవాడతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉద్రిక్తత నెలకొనే అవకాశం ఉంది. టీడీపీ శ్రేణులు ధర్నాలు, రాస్తోరోకోకు ప్లాన్ చేస్తున్నారు. అంతకుముందు స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నేటి ఉదయం నుంచి దాదాపు ఏడున్నర గంటలకు పైగా ఏసీబీ కోర్టులో వాదనలు కొనసాగాయి. చంద్రబాబు తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. రాజకీయ ఉద్దేశంతోనే అరెస్ట్ జరిగిందని, ఈ కేసులో 409 సెక్షన్ పెట్టడం సరికాదన్నారు. ఒకవేళ ఆ సెక్షన్ పెట్టాలంటే సరైన సాక్ష్యం చూపాలని ఏసీబీ కోర్టులో సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. మరోవైపు సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదించారు. 2021లో కేసు నమోదు చేసినా ఇప్పటి వరకు చంద్రబాబును అరెస్ట్ చేయకపోవడంపై, ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరును ఎందుకు చేర్చలేదని సైతం కోర్టు ప్రశ్నించింది. ఈ ప్రశ్నలకు సమాధానాలు రిమాండ్ రిపోర్ట్‌లో పొందుపరిచామని అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వెల్లడించారు. రూ.271 కోట్ల స్కిల్ స్కామ్ అని కోర్టుకు తెలిపారు. కీలకమైన 409 సెక్షన్‌పై ఏసీబీ కోర్టులో సుదీర్ఘంగా వాదనలు జరిగాయి. దీనిపై ఇరు పక్షాలు వాదనలు వినిపించగా పలుమార్లు న్యాయమూర్తి విరామం తీసుకోగా ఎట్టకేలకు వాదనలు ముగిశాయి. కాగా, అవినీతి ఆరోపణలతో చంద్రబాబు అరెస్ట్ కావడం ఇదే తొలిసారి.స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో ప్రాథమిక ఆధారాలతో చంద్రబాబునాయుడిని నంద్యాల జిల్లాలో అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి సుమారు 11 గంటలపాటు రోడ్డు మార్గంలో విజయవాడకు శనివారం రాత్రి వరకు తరలించారు. అనంతరం సిట్ కార్యాలయంలోనే రాత్రంతా చంద్రబాబును ప్రశ్నించిన ఏపీ సీఐడీ అధికారులు ఉదయం కోర్టు ముందు హాజరు పరిచారు. ఈ క్రమంలోనే ఉదయం నుంచి సుమారు 8 గంటల పాటు సుదీర్ఘ విచారణ కొనసాగింది. అనంతరం చివరికి విజయవాడ ఏసీబీ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 22 వరకు చంద్రబాబుకు రిమాండ్ విధిస్తూ విజయవాడ ఏసీబీ కోర్టు ఉత్తర్వులు విడుదల చేసింది. ఏపీ సీఐడీ తరపు న్యాయవాది వినిపించిన వాదనలను ఏసీబీ కోర్టు సమర్థించింది. స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణంలో అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు నేరపూరిత కుట్రకు పాల్పడ్డారనేందుకు ప్రాథమిక ఆధారాలున్నాయని న్యాయమూర్తి తెలిపారు. ఈ క్రమంలోనే ఈ కేసులో 409 సెక్షన్ వర్తిస్తుందని తేల్చి చెప్పారు. 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధిస్తున్నట్లు విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

# గవర్నర్ కోటాలో కొత్త వారి ఎంపిక తప్పదా.?

అభిప్రాయం వినిపిస్తోంది.

### సానుకూల నిర్ణయం తీసుకునే అవకాశం లేనట్లే

ప్రభుత్వం నుంచి ఫైళ్లు వచ్చిన వెంటనే ఆమోదం తెలపలేనని, వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించిన తర్వాతనే తగిన నిర్ణయం తీసుకోవడం వీలవుతుందని, అందువల్లనే సమయం పడుతున్నదని గవర్నర్ ప్రకటించారు.

వారిద్దరూ ప్రభుత్వం పేర్కొన్న కేటగిరీలో ఫిట్ అవుతారో లేదో? ఒక నిర్ణయానికి రావడానికి పరిశీలన చేయాల్సి ఉన్నదని, ఆ కారణంగానే ఇంకా ఆమోదం తెలపకుండా అబ్జర్వేషన్‌లో పెట్టినట్లు స్వయంగా గవర్నర్ పేర్కొన్నారు. రాష్ట్ర తొలి మహిళా గవర్నర్‌గా నియమితులైన తర్వాత నాలుగేండ్లు పూర్తి చేసుకుని ఐదో సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా రాజ్‌భవన్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో నామినేటెడ్ ఎమ్మెల్సీ ఫైల్‌కు సంబంధించిన వివరాలను తమిళిసై సౌందర్ రాజన్ వెల్లడించారు.

దీంతో సానుకూల ఫలితం వచ్చేంతవరకూ వెయిట్ చేయడం మినహా దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణకు మరో అవకాశం లేకుండాపోయింది.

### కౌశిక్ రెడ్డి ఫైల్ తరహాలో వెనక్కి తీసుకుంటే మంచిదనే ఆలోచన

గతంలో సోషల్ సర్వీస్ విషయంలో కౌశిక్‌రెడ్డి ఫైల్‌కు సైతం గవర్నర్ ఆమోదం తెలపకపోవడంతో ఆ ప్రయత్నం నుంచి ప్రభుత్వం వెనకడుగు వేయక తప్పలేదు. రాజకీయాలతో సంబంధం ఉన్న వ్యక్తులకు ఎమ్మెల్సీ అవకాశాలను కల్పించుకునే స్వేచ్ఛ పార్టీలకు ఉంటుందిగానీ గవర్నర్ నామినేటెడ్ విషయంలో అర్హతలు, ప్రామాణికాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుందని ఆమె నొక్కిచెప్పడంతో పరోక్షంగా వారికి తగిన అర్హతలు లేవన్న అంశాన్ని బహిర్గతం చేసినట్లయింది.

### కేసీఆర్‌కు ప్రశంసలు - అయినా అదే వైఖరి

నెల రోజులుగా ఈ ఫైల్ ఆమోదానికి నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్నప్పటికీ గత నెల 25న సచివాలయ ప్రాంగణంలో ఆలయాల ప్రారంభోత్సవానికి స్వయంగా సీఎం ఆహ్వానం పలికి స్వాగతించడంతో ఆమోదం లభిస్తుందని అనుకున్నారు. కానీ అది జరిగిపోయి కూడా పది రోజులు దాటింది. అయినా ఈ ఫైల్‌కు గవర్నర్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. గవర్నర్ కేసీఆర్ ను పొగుడుతున్నారు. సూపర్ సీఎం అంటున్నారు కానీ బిల్లులు, ఎమ్మెల్సీల ఫైల్స్ పై సంతకం పెట్టేందుకు సిద్ధంగా లేరు. రాజ్‌భవన్‌కు, ప్రభుత్వానికి మధ్య స్నేహపూర్వక సంబంధాలు కొనసాగితే అనేక భిన్నాభిప్రాయాలకు తావు ఉండదని తమిళిసై అంటున్నారు. గతంలో గవర్నర్ నరసింహన్‌తో నామినేటెడ్ ఎమ్మెల్సీ విషయంలో పెద్దగా చిక్కులు ఎదురుకానప్పటికీ తమిళిసై వచ్చిన తర్వాత తొలుత కౌశిక్‌రెడ్డి, ఇప్పుడు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణకు ఇబ్బందులొచ్చాయి.

# వారాహి యాత్రలో 2 వేల క్రిమినల్స్

తనను ఉంచిన ఘటనపై చంద్రబాబు మద్దతు తెలిపారని, అలాంటి వ్యక్తిని అరెస్ట్ చేసిన సమయంలో తాను మద్దతు తెలిపానన్నారు. అది తన సంస్కారం అన్నారు. మంగళగిరి కార్యాలయంలో పవన్ మీడియాతో మాట్లాతుడూ.. తాను పార్టీ పనులు, మీటింగ్ కోసం ఏపీకి వస్తుంటే పోలీసులు తనను అడ్డుకోవడంపై మండిపడ్డారు. చంద్రబాబుకు తాను మద్దతు తెలిపితే, నేరుగా వెళ్లి టీడీపీ అధినేతను కలుస్తానని వాళ్లే ఊహించుకుని తనకు అడ్డంకులు కలిగించడం తప్పు కాదా అని ఏపీ ప్రభుత్వాన్ని, పోలీసులను ప్రశ్నించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అమలాపురంలో కోనసీమలో తన వారాహి యాత్రలో 2 వేల మంది కిరాయి సైన్యాన్ని , క్రిమినల్స్ ను సీమ జిల్లాల నుంచి రప్పించారని ఆరోపించారు. జనంలో కలిసిపోయి కనీసం 50 మందిని చంపాలని వారికి టార్గెట్ ఇచ్చారని సంచలన విషయాలు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఇంటెలిజెన్స్ కు సమాచారం తెలియడంతో.. ఇలాంటి పనులు మానుకోవాలని హెచ్చరించడంతో వాళ్లు కొంతమేరకు తగ్గారని చెప్పారు. అయినప్పటికీ తణుకులో, భీమవరంలో ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చేశారని చెప్పారు. వారాహి యాత్ర జరుగుతున్నన్ని రోజులు కిరాయి గూండాలు తమను, ప్రజల్ని టార్గెట్ చేశారని చెప్పుకొచ్చారు. ప్రశ్నించే గొంతు ఉండొద్దని వైసీపీ శ్రేణులు ఈ దారుణమైన చర్యలకు దిగుతున్నాయని మండిపడ్డారు.వారాహి నాల్గో విడత కృష్ణా జిల్లాలో ప్రారంభిస్తామన్నారు. తన సభలకు లక్షలాది మంది వచ్చినా, రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయలేదన్నారు. ఓ పార్టీ అధ్యక్షుడిని అయినా, తనను పోలీసులు అడ్డుకున్నారని.. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లిందన్నారు. 16 నెలలు జైల్లో ఉన్న జగన్, రిచెస్ట్ సీఎం తమను పరిపాలిస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నేర చరిత్ర ఉన్న వ్యక్తులు, ఇతర నేతల్ని అరెస్ట్ చేయాలని ఆశపడతారని ఎద్దేవా చేశారు. పోలీసు వ్యవస్థను నిర్వీర్యం చేశారని, వాళ్లపై ఒత్తిడి ఉంటుందన్నారు. అమెరికా లాంటి అగ్రదేశాల నేతలు హాజరైన జీ20 సదస్సు ఢిల్లీలో జరుగుతున్న సమయంలో చంద్రబాబును ఉద్దేశపూర్వకంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు. ప్రతిపక్ష నేతల్ని అరెస్ట్ చేపిస్తుంటే, మన గడ్డ మీదకే నేతల్ని రాకుండా చేయడం ఏపీలో పాలనకు నిదర్శనం అన్నారు. ఓ విషయంపై ప్రశ్నించిన లాయర్ పై సైతం హత్యాయత్నం కేసు పెట్టారని గుర్తుచేశారు. చిన్నాన్న హత్య కేసులో సైతం ప్రత్యక్షంగా విచారణకు హాజరుకాకుండా వారికి పర్మిషన్ లభిస్తుందని, కానీ మనకు మాత్రం సాక్ష్యాలు లేకున్నా అరెస్ట్ చేపిస్తారండూ మండిపడ్డారు. దశాబ్దాల పాటు రాజకీయాలు చేసిన చంద్రబాబును అడ్డుకుంటారు, సెలబ్రిటీ అయిన తను విమానంలో రానివ్వరు, రోడ్డు మార్గంలో అడ్డుకుంటారు. హొటల్లోనే కూర్చోవాలని ఎందుకు శాసిస్తున్నారని ప్రశ్నించారు. మద్యపాన నిషేధం చేయడం లేదని ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. రూపాయి కోసం జనం ఇంత కష్టపడుతుందే వీళ్లు మద్యపానంతో కోట్లు సంపాదిస్తున్నారని, రాష్ట్రానికి ఇవి చీకటి రోజులన్నారు. వైసీపీ వ్యతిరేక ఓటు చీల్చాలని, లేకపోతే అధికారం కోల్పోతామని భయపడుతున్నారని చెప్పారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం హోం మంత్రి అమిత్ షాతో సైతం తాను మాట్లాడనని, మన సమస్యలపై పోరాటం కొనసాగించాలని వైసీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# ఏపీ బంద్‌కు టీడీపీ పిలుపు

పుట్టించింది. 2014-2019 మధ్యకాలంలో స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లో వందల కోట్ల రూపాయల మేర ఆర్థిక అవకతవకలకు పాల్పడిన ఆరోపణలను ఎదుర్కొంటోన్న నేపథ్యంలో చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ నేడు రాష్ట్రవ్యాప్త బంద్‌కు పిలుపునిచ్చింది తెలుగుదేశం పార్టీ.

ఈ మేరకు అన్ని జిల్లాల పార్టీ అధ్యక్షులకు సమాచారాన్ని పంపించింది. నియోజకవర్గాలు, మండల స్థాయిలో బంద్‌ను విజయవంతం చేయాలని, కిందిస్థాయి కార్యకర్త వరకూ ప్రతి ఒక్కరు బంద్‌లో పాల్గొనాలని టీడీపీ రాష్ట్రశాఖ అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. జగన్ ప్రభుత్వం సాగిస్తోన్న అక్రమ దాడులు, అరెస్టులకు నిరసనగా ప్రజలందరూ స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జగన్ పాలనకు చరమగీతం పలికే రోజులు ఎంతో దూరంలో లేవని హెచ్చరించారు. ఇంకో తొమ్మిది నెలల్లో తామే అధికారంలోకి వస్తామని, ఇంతకు ఇంత బదులు తీర్చుకుంటామని అన్నారు. టీడీపీ తలపెట్టిన ఈ బంద్‌కు జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ మద్దతు తెలిపాయి. తాము కూడా బంద్‌లో పాల్గొంటామని ప్రకటించాయి. టీడీపీ బంద్‌కు తాము సంఘీభావాన్ని ప్రకటిస్తోన్నామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. ప్రజాకంటక చర్యలు, ప్రతిపక్షాలపై దాడులు, అరెస్టులకు నిరసనగా టీడీపీ తలపెట్టిన బంద్‌లో పాల్గొంటామని చెప్పారు. జనసేన శ్రేణులు శాంతియుతంగా బంద్ పాటించాలని కోరారు.

# తెలంగాణలో బీజేపీకి ఫుల్ డిమాండ్

గద్దెనెక్కాలని విపక్ష పార్టీలు ఉవ్విళ్లూరుతున్నారు. ఈ క్రమంలోనే వ్యూహాలు రచిస్తూ ముందుకు సాగుతున్నాయి. ఇందులో భాగంగానే గెలుపుగుర్రాల వేట ప్రారంభించాయి. మొన్ననే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల టికెట్ల కోసం ఔత్సాహికుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా విశేష స్పందన లభించింది. ఆ దరఖాస్తులను స్క్రూటినీ చేసి అర్హులైన ఆశావాహుల పేర్లతో జాబితాను తయారు చేసి, సీల్డ్ కవర్‌లో ఢిల్లీ అధిష్ఠానానికి పంపించింది. కాగా ఇప్పుడు బీజేపీ వంతు వచ్చింది. కాంగ్రెస్ దారిలోనే నడుస్తోన్న బీజేపీ ఔత్సాహికుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించగా కమలం పార్టీకి కూడా అదే స్థాయి స్పందన రావటం విశేషం. అయితే తెలంగాణలో కాంగ్రెస్ ప్రధాన పక్షంగా ఉండటం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చక్రం తిప్పిన కీలక నేతలంతా రాష్ట్రానికి చెందినవాళ్లే కావటంతో కేడర్ కూడా గట్టిగానే ఉండటంతో ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న చాలా మంది నేతలు పోటీ చేసేందుకు ముందుకొచ్చారనుకుందాం. కానీ తెలంగాణలో చాలా తక్కువ స్థాయిలో కేడర్ ఉన్న కమలం పార్టీకి కూడా ప్రస్తుతం మంచి డిమాండ్ నడుస్తోంది. రాష్ట్రంలో సాంకేతికంగా చూసుకుంటే కేవలం ముగ్గురంటే ముగ్గురే ఎమ్మెల్యేలున్న బీజేపీకి మొన్నటి వరకు 119 స్థానాల్లో నిలబెట్టేందుకు అభ్యర్థులు కూడా లేరంటూ అధికార పక్షం విమర్శించిన సందర్భాలున్నాయి. అలాంటిది ఇప్పుడు పోటీకి నిలబడేందుకు ఆశావాహుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తే అనూహ్య స్థాయిలో స్పందన రావటం గమనార్హం.

ఈ నెల 4న ప్రారంభమైన దరఖాస్తు ప్రక్రియకు చివరి రోజు. ఆదివారం సాయంత్రం 4 గంటల వరకే ధరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉంది. అయితే దరఖాస్తులకు కాంగ్రెస్ పార్టీలా ఫీజు పెట్టకపోవటంతో చాలా మంది ఔత్సాహికులు దరఖాస్తులు పెట్టుకున్నారు. అయితే.. నిన్న ఒక్కరోజే ఏకంగా 1603 మంది ఆశవాహులు దరఖాస్తులు చేసుకోగా చివరి రోజైన ఈరోజు ఒక్కరోజే 2781 దరఖాస్తులు రావటం విశేషం. దీంతో బీజేపీ ఎమ్మెల్యే టికెట్ కోసం వచ్చిన మొత్తం దరఖాస్తులు సంఖ్య 6003కు చేరింది. దీంతో బీజేపీకి తెలంగాణలో ఫుల్ డిమాండ్ ఉన్నట్టుగా తెలుస్తోంది. బీజేపీ తరఫున పోటీ చేసేందుకు నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఉత్సాహం చూపిస్తున్నట్టు తెలుస్తోంది. ఇదిలా ఉంటే మరి ఇన్ని వేల అప్లికేషన్లలో ఎంత మంది అర్హులు, ఎంతమందికి నిజంగా ఎన్నికల్లో పోటీ చేసే సత్తా ఉంది అని తేల్చేందుకు పార్టీ రాష్ట్ర నాయకత్వానికి పెద్ద పనే పెట్టినట్టయింది. అయితే అప్లికేషన్లకు ఎలాంటి ఫీజు లేకపోవటంతోనే సామాన్య కార్యకర్తలు కూడా పోటీ చేసేందుకు దరఖాస్తులు పెట్టుకున్నట్టు తెలుస్తోంది.

# తెలంగాణ ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

ప్యానెల్లను ఏర్పాటు చేసింది. ఈ వారంలో రాష్ట్రంలో భారీ బహిరంగ సభను సైతం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది.తెలంగాణలో త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం ఎన్నికల నిర్వహణ కమిటీ, మేనిఫెస్టో కమిటీ, స్ట్రాటజీ కమిటీ సహా వివిధ కమిటీలను కాంగ్రెస్ ఏర్పాటు చేసింది.

ఎన్నికల నిర్వహణ కమిటీకి దామోదర రాజనర్సింహ నేతృత్వం వహిస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కమిటీలో సభ్యులుగా వంశీచంద్ రెడ్డి, ఇ.కొమురయ్య, జగన్ లాల్ నాయక్, ఫకృద్దీన్ ఉన్నారు. మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వైస్ చైర్మన్ గా గడ్డం ప్రసాద్ నియమితులయ్యారు. స్ట్రాటజీ కమిటీకి ప్రేమ్ సాగర్ రావు నేతృత్వం వహిస్తారు. వీటితో పాటు ఏఐసీసీ ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ కమిటీ, పబ్లిసిటీ కమిటీ, ఛార్జ్ షీట్ కమిటీ, కమ్యూనికేషన్స్ కమిటీ, ట్రైనింగ్ కమిటీలను కూడా కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసింది. తక్షణమే ఈ కమిటీల ఏర్పాటు ప్రతిపాదనకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ఆమోదం తెలిపినట్లు పార్టీ ఒక ప్రకటనలో తెలిపింది. తెలంగాణలో ఈ ఏడాది చివర్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అధికార భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)ని గద్దె దింపుతామని కాంగ్రెస్ ధీమా వ్యక్తం చేసింది. బీజేపీ, బీఆర్ఎస్ లకు చెక్ పెట్టేందుకు తమ ముందున్న అన్ని వనరులను ఉపయోగించుకుంటోంది. ఇప్పటికే పలు హామీలు ప్రకటించింది. ఎన్నికల బరిలో నిలిపే అభ్యర్థుల జాబితాను త్వరలోనే ప్రకటిస్తామని ఆ పార్టీ వర్గలు చెబుతున్నాయి. ఇటీవలే అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలవడానికి దరఖాస్తు చేసుకున్నారనీ, ఎంపికపై కసరత్తు జరుగుతున్నదని కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.

# ముగిసిన జీ20 సదస్సు

మోదీ ప్రస్తావించడం అభినందనీయమని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఐరాసలో శాశ్వత సభ్యత్వం అందిస్తే తాత్కాలిక సభ్యదేశాలు కూడా రాజకీయంగా బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు వరల్డ్ బ్యాంక్, ఇంటర్నేషనల్ మానిటరింగ్ ఫండ్ ఐఎంఎఫ్ వద్ద మరింత ప్రాతినిధ్యం కోరుకుంటున్నట్లు లులా డా సిల్వా వివరించారు.అంతర్జాతీయ పెరుగుతున్న విశ్వాస లోపానికి ముగింపు పలకాలని ఈ జీ20 సదస్సులో చర్చించడం మరో పెద్ద విజయమని పేర్కొన్నారు. ఈ క్రమంలనే అంతర్జాతీయ జీవఇంధన కూటమిని ఏర్పాటు చేయడం వల్ల అమెరికా, భారత్, సౌదీ అరేబియా, గల్ఫ్ దేశాల మధ్య కొత్త సంబంధాలకు ఆరంభమని ప్రధాని మోదీ చెప్పారు. ఇక జీ20 దేశాలన్నీ ఏకగ్రీవంగా ఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం ఇవ్వడం అనేది ప్రాదేశిక సమగ్రత అంతర్జాతీయంగా శాంతి, సుస్థిరత సాధించేందుకు అంతర్జాతీయ మానవతా చట్టాన్ని అన్ని దేశాలు ఆమోదించినట్లేనని స్పష్టం చేశారు.అయితే ఈ క్రమంలోనే పలు అంశాలతో జీ20 సమావేశాల మొదటి రోజే ఢిల్లీ డిక్లరేషన్‌కు సభ్య దేశాలు ఆమోదం తెలిపాయి. రష్యా, చైనా అధినేతల గైర్హాజరీలోనూ ఢిల్లీ డిక్లరేషన్‌కు ఆమోదం కల్పించడం మరో విశేషం. ఈ సందర్భంగా 2030 నాటికి అంతర్జాతీయ పునరుత్పాదక శక్తి సామర్థ్యాలను మూడింతలు చేయాలని జీ20 సభ్య దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. అయితే ఆయా దేశాల్లో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా బొగ్గును దశల వారీగా తగ్గించే ప్రయత్నాలు చేయాలని నిర్ణయించాయి. అయితే ఆయిల్, గ్యాస్ సహా అన్ని శిలాజ ఇంధనాలను దశలవారీగా తొలగించడానికి ఎలాంటి ప్రకటనలు తీసుకోలేదు.

# కుమ్మరించిన కుండపోత

మెరుపులతో వర్షం భయంకరంగా కురిసింది. భారీ వర్షంతో నగరంలోని రోడ్లన్నీ జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతాలు మరోసారి వణికిపోయాయి. రోడ్లు కనిపించనంతగా వర్షం కురియటంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. సెలవు దినం అయినప్పటికీ ఆయా ప్రాంతాల్లో రోడ్లపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. ప్రయాణాలు సాగిస్తోన్న వాహనదారులు వరుణుడి ప్రతాపానికి తడిసి ముద్దయిపోయారు.సికింద్రాబాద్, పంజాగుట్ట, మలక్ పేట, దిల్ సుఖ్ నగర్, ఉప్పల్, ఎల్బీనగర్, మాదాపూర్, జూబ్లీ హిల్స్, బంజారా హిల్స్, కూకట్ పల్లి, మియాపూర్, అమీర్ పేట, ఎస్సార్ నగర్, మూసాపేట, బోరబండ, ఖైరతాబాద్, మెహదీపట్నం, గచ్చిబౌలి, టోలీచౌకి లాంటి ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. షేక్ పేట, గోల్కొండ, రాజేంద్రనగర్, చార్మినార్, బాలాపూర్ లాంటి ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి. సుమారు అరగంటపాటు అతిభారీ వర్షం కురియగా కొంచెం తీవ్రత తగ్గి కొనసాగుతూనే ఉంది. పంజాగుట్ట, జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్, గచ్చిబౌలి లాంటి ప్రధాన కూడళ్లలలో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు కీలక వ్యాఖ్యలు చేశారు. జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి నగరవాసులకు కీలక సూచనలు చేశారు. నగరవాసులంతా వీలైనంత వరకు ఇళ్లలోనే ఉండాలని సూచించారు. అత్యవరసమైతే తప్ప బయటకు రావొద్దని సూచించారు. వర్షాలతో ఏమైనా సమస్యలు ఏర్పడితే జీహెచ్ఎంసీ కంట్రోల్ రూం టోల్ ఫ్రీ నెంబర్లు 040-21111111, 9000113667 కు కాల్ చేయాలని సూచించారు.

# కొత్తగూడెం అసెంబ్లీ బీజేపీ అభ్యర్థిగా కేవీ రంగా కిరణ్ దరఖాస్తు



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) రాబోయే తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం బీజేపీ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించాలంటూ ఆదివారం హైదరాబాద్ రాష్ట్ర బీజేపీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేవీ రంగాకిరణ్ దరఖాస్తు అందచేశారు. ఈ సందర్భంగా కేవీ రంగాకిరణ్ మాట్లాడుతూ పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా పార్టీ అభివృద్ధి కొరకు చేసిన కృషి, సనాతన ధర్మాన్ని హిందుత్వ భావజాలాన్ని భావితరాలకు అందించేందుకు ఆయన చేసిన ఆధ్యాత్మిక, పలు సేవా కార్యక్రమాలతో పాటు బిసి సామాజిక వర్గం కావడంతో పార్టీ ఆయనకు పోటీ చేసే అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ ఇచ్చిన కార్యక్రమాలతో పాటు స్థానిక ప్రజా సమస్యలపై పలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. సింగరేణిలో బిఎంఎస్ , పార్టీ వివిధ క్షేత్రాల అభివృద్ధి కొరకు కృషి చేసారు. మాజీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ కుమార్ చేపట్టిన ప్రజా సంగ్రామయాత్ర లో ఈవెంట్స్ అండ్ ఇంటరాక్షన్ కమిటీ కన్వీనర్ గా 40 రోజులు పూర్తి సమయం కేటాయించి అంకితభావంతో పనిచేసి పార్టీ పెద్దల మన్ననలు పొందారు. హైదరాబాద్ జిహెచ్ఎంసి ఎన్నికల్లో రాంనగర్ కార్పొరేటర్ రవి చారి గెలుపులో ఆయన కీలకపాత్ర వహించారు. దుబ్బాక, హుజురాబాద్, మునుగోడు ఉప ఎన్నికల్లో , ఖమ్మం కార్పొరేషన్, , కొత్తగూడెం మున్సిపాలిటీ ఎన్నికల్లో పనిచేశారు. ఓబిసి జాతీయ మీడియా సెల్ కోఆర్డినేటర్ గా పల్లె పల్లెకు ఓబీసీ గడప గడపకు బిజెపి కార్యక్రమాన్ని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మండలాల్లో విజవంతంగా పూర్తిచేశారు.ముఖ్యంగా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో ఉన్న పలు ఆలయాల అభివృద్ధి కొరకు విశేష కృషి చేసారు. అదేవిధంగా మూడు సంవత్సరాలుగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో 50,60 వేల మంది భక్తులతో చేసిన లక్ష దీపోత్సవ కార్యక్రమం ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఆర్కే చారిటబుల్ సర్వీస్ సొసైటీ ద్వారా కోవిడ్ సమయంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అప్పటి జిల్లా కలెక్టర్ ఎంవీ రెడ్డి తో ప్రశంసలు అందుకున్నారు. అదేవిధంగా మీడియా రంగంలో ఉండటం, బీసీ సామాజిక వర్గం కావడంతో బీసీ కులాల మద్దతు ఆయనకు అనుకూల అంశాలు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు ,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి చింతలచెర్వు శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా కోశాధికారి జల్లారపు శ్రీనివాస్ పాల్గొన్నారు.

### ఏపీలో కొనసాగుతున్న టీడీపీ బంద్..

### ఆందోళనకారులను పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్న పోలీసులు



తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు అరెస్ట్‌కు నిరసనగా ఆ పార్టీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా బంద్ కొనసాగుతోంది. కార్యకర్తలు, నాయకులు ఎక్కడికక్కడ రోడ్లపైకి వచ్చి నిరసన తెలుపుతున్నారు. ఆర్టీసీ బస్టాండ్లు, కూడళ్లలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తున్నారు. పోలీసులు వారిని ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలిస్తున్నారు.

చంద్రబాబును వెంటనే విడుదల చేయాలంటూ ప్రకాశం జిల్లా వ్యాప్తంగా టీడీపీ శ్రేణులు ఆందోళనకు దిగాయి. ఒంగోలు బస్టాండ్, గిద్దలూరు బస్టాండ్ల వద్ద ఆందోళన కొనసాగుతోంది. బస్సులను అడ్డుకున్న కార్యకర్తలను పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విజయనగరంలో బస్టాండ్ ముందు బైఠాయించి బస్సులను అడ్డుకున్నారు. తిరుపతిలోని అంబేద్కర్ కూడలి వద్ద టీడీపీ నేతలు నిరసన ప్రదర్శన చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చంద్రబాబును వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరు బస్ డిపో ఎదుట టీడీపీ నాయకులు ఆందోళనకు దిగారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను, నెల్లూరులో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని గృహనిర్బంధం చేశారు.



# రూటు మార్చిన ఆనంద్ దేవరకొండ..

**- గన్స్ పట్టుకొని యాక్షన్ మోడ్‌లోకి!**

- బేబి సినిమాతో భారీ హిట్ సొంతం చేసుకున్న ఆనంద్
- గం గం గణేశా చిత్రంతో రాబోతున్న యువ నటుడు
- ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేసిన సమంత

విజయ్ దేవరకొండ తమ్ముడిగా టాలీవుడ్ ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఆనంద్ దేవరకొండ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నాడు. ఈ క్రమంలో 'బేబి' సినిమాతో కెరీర్‌లో అతి పెద్ద సక్సెస్ అందుకున్నాడు. ఈ చిత్రం తర్వాత అతను రూటు మార్చాడు. ఇన్నాళ్లూ సాఫ్ట్ సినిమాలు, లవర్ బాయ్ ఇమేజ్ ఉన్న పాత్రల్లో నటించిన ఆనంద్ తొలిసారి మాస్, యాక్షన్ క్యారెక్టర్ లో కనిపించబోతున్నాడు. బేబి తర్వాత 'గం గం గణేశా' అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాడు. ఈ చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అగ్ర హీరోయిన్ సమంత సోషల్ మీడియా ద్వారా విడుదల చేసింది. ఈ పోస్టర్లో ముఖంపై గాయాలతో రెండు పెద్ద గన్స్ పట్టుకుని ఆనంద్ నవ్వుతూ కనిపించాడు. బ్యాగ్రౌండ్‌లోనూ గన్స్ పట్టుకున్న ఓ గ్యాంగ్, బాంబ్ బ్లాస్టింగ్ విజువల్స్‌తో కనిపిస్తున్నాయి. దాంతో పాటు రాజా వారి పల్లి అనే బోర్డుపై 'రన్ ఫన్ గన్' క్యాప్షన్ రాసి ఉంది. వీటినిబట్టి ఇది విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే యాక్షన్ కామెడీ చిత్రం అని అర్థమవుతోంది. ఈ చిత్రంతో ఉదయ్ శెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. హై లైఫ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కేదార్ సెలగంశెట్టి, వంశీ కారుమంచి నిర్మిస్తున్నారు.

# ఆసక్తికరంగా విజయ్ ఆంటోనీ 'రత్తం' ట్రైలర్




కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ ఆంటోనీ నటిస్తున్న తాజా చిత్రం రత్తం. ఈ చిత్రాన్ని డేట్స్ ఖాళీ లేకపోవడంతో మొదట అక్టోబర్, లేదా నవంబర్‌లో విడుదల చేద్దామనుకుంది చిత్రబృందం. కానీ ప్రభాస్ సలార్ విడుదల తేదీ వాయిదా పడడంతో ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 28న విడుదల చేయనున్నారు. ఇక ఇప్పటికే మోషన్ పోస్టర్, ఫస్ట్ లుక్ విడుదల చేసిన చిత్రబృందం తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది. ఈ ట్రైలర్‌ను గమనిస్తే.. ఇది ఒక క్రైమ్ థ్రిల్లర్ అని తెలుస్తుంది. చెన్నైలో విధ్వంసం సృష్టించే వరుస హత్యల నేపథ్యంలో ఈ చిత్రం తెరకెక్కింది. ఈ దారుణ హత్యలు వల్ల రాష్ట్ర మంత్రులు రాజీనామాకు దారితీసి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడం ట్రైలర్‌లో చూడవచ్చు. ఇక మీడియా, న్యాయవ్యవస్థ మధ్య ఉన్న అనుబంధం ప్రజలను ఎలా ప్రభావితం చేస్తుంది అనేది మిగిలిన కథ. ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ నిర్మించిన ఈ సినిమాలో నందితా శ్వేత జర్నలిస్ట్ పాత్రలో కనిపించగా.. మహిమా నంబియార్, రమ్య నంబిసన్, ఉదయ్ మహేష్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# ఆహాలో రానున్న అర్జున్ దాస్ కొత్త మూవీ.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే?



తమిళ నటుడు అర్జున్ దాస్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇతని కన్నా అతని వాయిస్‌కే చాలా మంది ఫ్యాన్స్ ఉన్నారు. ఆయన వాయిస్‌లో బేస్ మాములుగా ఉండదు. సింపుల్ డైలాగ్‌ను కూడా తన వాయిస్‌తో వేరే లెవల్‌కు తీసుకెళ్తాడు. రీసెంట్‌గా వచ్చిన ఓజీ టీజర్‌లో తన వాయిస్ ఓవర్‌తో మెస్మరైజ్ చేశాడు. ఇక అర్జున్ దాస్ తాజాగా నటించిన చిత్రం 'అనీతి' దుషరా విజయన్ కథనాయికగా నటించింది. ప్రముఖ దర్శకుడు శంకర్ నిర్మాణ సంస్థ ఎస్.కె.పిక్చర్స్ పతాకంపై నిర్మించిన ఈ సినిమాకు వసంత బాలన్ దర్శకత్వం వహించాడు. జులై 21న విడుదలైన ఈ చిత్రం మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. తాజాగా ఈ చిత్రం ఓటీటీ లాక్ చేసుకుంది.ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ ఆహా తమిళ్‌లో సెప్టెంబర్ 15న నుంచి ఈ సినిమా స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. కథలోకి వెళితే.. ఈ సినిమాలో అర్జున్ దాస్ డెలివరీ బాయ్ నటించాడు. ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనే ఓ డెలివరీ బాయ్ చుట్టూ సినిమా తిరుగుతుండగా అతడికి చికిత్స సమయంలో ఓ అమ్మాయితో ప్రేమలో పడతాడు. అతను ఆమెతో సంతోషకరమైన జీవితాన్ని గడపాలని కలలు కంటాడు, అయితే చివరికి వాళ్లిద్దరూ కలిసారా లేదా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఇక జీవీ ప్రకాష్ సంగీతం అందించిన ఈ సినిమాలో కాళీ వెంకట్, వనిత విజయకుమార్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు.

# మార్క్ ఆంటోనీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు చీఫ్ గెస్ట్‌గా పవన్ కళ్యాణ్ ఫ్యాన్





తెలుగు, తమిళం సుపరిచితుడైన విశాల్ నటిస్తోన్న తాజా చిత్రం మార్క్ ఆంటోనీ . యాక్షన్ థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీకి అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఎస్‌జే సూర్య సెల్వ రాఘవన్ సునీల్ ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా వినాయక చవితి కానుకగా సెప్టెంబర్ 15న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇక తమిళంతో పాటు తెలుగులోనూ ఈ సినిమాను గ్రాండ్ లెవల్లో రిలీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో టాలీవుడ్‌లో పెద్ద ఎత్తున ప్రీ రిలీజ్ వేడుకను ప్లాన్ చేశారు. ఇప్పటికే చెన్నైలో చేసిన వేడుకకు ఊహించని స్థాయిలో రెస్పాన్స్ వచ్చింది. దాంతో తెలుగులోనూ అదే స్థాయిలో ప్రీ రిలీజ్ వేడుకను ప్లాన్ చేస్తున్నారు. దానికోసం ఫిలింనగర్‌లోని జే.ఆర్.సీ కన్వెషన్ హాల్‌ను ఎంచుకున్నారు. సెప్టెంబర్ 10 తేదిన ప్రీ రిలీజ్ వేడుక జరుగనుంది. ఇక ఈ వేడుకకు టాలీవుడ్ స్టార్ హీరో, పవన్ కళ్యాణ్ హార్డ్‌కోర్ ఫ్యాన్ నితిన్ చీఫ్ గెస్ట్‌గా రాబోతున్నాడు. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో వెల్లడించారు.

# సైలెంట్‌గా ఓటీటీలోకి వచ్చేసిన 'మ్యూజిక్ స్కూల్'.. స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ ఏదంటే




బాలీవుడ్ స్టార్ నటుడు శర్మన్ జోషి హీరోయిన్ శ్రియా శరణ్ ప్రధాన పాత్రల్లో వచ్చిన సినిమా మ్యూజిక్ స్కూల్ . ఈ సినిమాకు మాజీ ఐఏఎస్ అధికారి పాపారావు బియ్యాల దర్శకత్వం వహించగా.. మ్యూజిక్ మ్యాస్ట్రో ఇళయరాజా సంగీతం అందించాడు. మే 12న థియేటర్లలోకి వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని నమోదు చేసుకుంది. ఇప్పటికే విమర్శకుల ప్రశంసలు అందుకున్న ఈ చిత్రం తాజాగా ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది.ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ అమెజాన్ ప్రైమ్ వీడియోలో మ్యూజిక్ స్కూల్ ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ విషయాన్ని మేకర్స్ సోషల్ మీడియాలో వెల్లడించారు.చదవులు ముఖ్యమా కళలు ముఖ్యమా చిన్నతనంలో పిల్లలు ఎలా తమ కెరీర్‌ను ఎంచుకోవాలో మ్యూజిక్ స్కూల ఫిల్మ్ మనకు కళ్లకు కట్టినట్లు చూపిస్తుంది. పాపారావు బియ్యల డైరెక్ట్ చేసిన ఈ సినిమా పిల్లల్లో దాగిన ట్యాలెంట్‌ను వెలికి తీస్తుంది. కిడ్స్‌గా ఉన్నప్పుడు చదువుల కోసం పేరెంట్స్ పెట్టే టెన్షన్ తెలిసిందే. అకాడమిక్స్‌లో సూపర్ మార్క్స్ స్కోర్ చేయాలని తల్లితండ్రులు హైరానా పెడుతుంటారు. ఆ సమయంలో ఆటలు, పాటలు లాంటి ఎక్స్‌ట్రాకర్యూలర్ కార్యక్రమాలకు పిల్లల్ని దూరంగా పెడుతుంటారు. అయితే మ్యూజిక్ స్కూల్ చిత్రంలో కళలకు ప్రాధాన్యత ఇచ్చిన తీరు ఆకట్టుకుంటుంది. ఇక ఈ మూవీలో ప్రకాశ్ రాజ్, లీలా సాంసన్‌లు ప్రత్యేక పాత్రలు పోషించారు.

# గూస్‌బంప్స్ తెప్పిస్తున్న డైజీ మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్..!



ఈ మధ్య కన్నడ సినిమాలు సృష్టిస్తున్న భీభత్సాలు అంతా ఇంతా కాదు. ఒకప్పుడు డబ్బింగ్ రూపంలో రిలీజైన సినిమాలను కూడా అంతగా పట్టించుకోని ప్రేక్షకులు ఇప్పుడు కన్నడ సినిమాలొస్తే సబ్ టైటిల్స్ పెట్టుకుని మరీ చూస్తున్నారు. మరీ ముఖ్యంగా 'కేజీఎఫ్ సిరీస్', 'కాంతార', 'చార్లీ777' వంటి పలు సినిమాలు కన్నడ పరిశ్రమ రూపు రేఖల్ని మార్చేశాయి. ఇక ఈ ఇండస్ట్రీ నుంచి ఏదైనా కొత్త సినిమా వస్తుందంటే అందరూ తెగ ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. కాగా అలాంటి అంచనాలతోనే తెరకెక్కుతున్న మరో సినిమా 'డైజీ'. కన్నడ స్టార్ నటుడు రమేష్ అరవింద్ హీరోగా నటిస్తున్న ఈ సినిమాకు ఆకాష్ శ్రీవత్సవ్ దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా నటుడు రమేష్ అరవింద్ బర్త్‌డే సందర్భంగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను మేకర్స్ రివీల్ చేశారు. పోస్టర్ చూస్తుంటే ఇది కూడా అవుట్ ఆఫ్ ది బాక్స్ కంటెంట్‌తో రానున్నట్లు తెలుస్తుంది. పోస్టర్‌లో రమేష్ మొహాన్ని పలు రంగులతో కప్పేసి చెవికి కమ్మలు పెట్టుకుని చాలా యూనిక్‌గా ఉన్నాడు. అదే విధంగా పోస్టర్ కాస్త థ్రిల్లింగ్‌గా డిజైన్ చేశారు. పోస్టర్‌తోనే సినిమాపై తిరుగులేని అంచనాలు నెలకొన్నాయి. ఇక రమేష్ 106వ సినిమాగా తెరకెక్కుతున్న డైజీ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. విభా ప్రొడక్షన్ బ్యానర్‌పై రవి కశ్యప్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. రమేష్ అరవింద్ కన్నడలో గత నాలుగు దశాబ్దాలుగా సినిమాలు చేస్తున్నాడు. కన్నడలో మోస్ట్ వర్సటైల్ యాక్టర్‌లలో ఆయన ఒకడు. తెలుగులోనూ రమేష్ అరవింద్ రుద్రవీణ, పరమశివుడు, లిటిల్ సోల్జర్స్ వంటి పలు సినిమాల్లో మెరిసాడు. ఇక ఆదివారంతో ఆయన 59వ పడిలోకి అడుగుపెడుతున్నాడు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఆయనకు పలువురు సెలబ్రిటీలు, ఫ్యాన్స్ బర్త్‌డే విషెస్‌ను తెలియ జేస్తున్నారు.

# ఓటీటీ డేట్ లాక్ చేసుకున్న భోళా శంకర్..



చిరు కెరీర్‌లో తొలిసారి జీరో షేర్ అనే మాట వినాల్సి వచ్చిందంటే అది భోళా శంకర్ సినిమాతోనే. ఈ సినిమా కొట్టిన దెబ్బ అంతా ఇంతా కాదు. మెగా అభిమానులు దీన్నొక పీడకలలా వర్ణిస్తుంటారు. దాదాపు వంద కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా అందులో పావు వంతు కలెక్షన్‌లు కూడా తెచ్చిపెట్టలేకపోయింది. మెహర్ రమేష్ ఇంకా పాత చింతకాయ పచ్చడి విధానంలోనే సినిమాలను చేస్తున్నాడని ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాడు. ఇలాంటి సినిమాను చిరు సైతం ఎలా చేశాడంటూ పలువురు ఫ్యాన్స్ కూడా తీవ్రంగా నిరాశ పడ్డారు. ఆచార్యనే అనుకుంటే మెగాస్టార్‌కు భోళా శంకర్ అంతకంటే పెద్ద డిజాస్టర్‌నే మిగిల్చింది. ఇక ఇదిలా ఉంటే తాజాగా ఈ సినిమా ఓటీటీ డేట్‌ను లాక్ చేసుకుంది. సెప్టెంబర్ 15 అంటే రానున్న శుక్రవారం నుంచి ఈ సినిమా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఇక ఈ సినిమా రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ సంస్థ దక్కించుకుంది. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సినిమా అందుబాటులో ఉండనుంది. నిజానికి ఈ సినిమా అనౌన్స్‌మెంట్ నుంచే జనాల్లో పెద్దగా అంచనాల్లేవు. చిరు ఫ్యాన్స్ సైతం ఇది కూడా పోతుందని ముందుగానే ఫిక్సయిపోయారు. అయితే కథలో మాస్ హంగులు పుష్కలంగా ఉన్నాయి కాబట్టి ఓ మోస్తరు విజయమైనా సాధిస్తుందని అనుకున్నారు. కానీ మెగా ఫ్యాన్స్ ఆశలన్నీ తలకిందులయ్యాయి. మెహర్ రమేష్ దర్శకత్వం వహించిన ఈ సినిమా తమిళంలో సూపర్ హిట్టయిన వేదాళంకు రీమేక్‌గా తెరకెక్కింది. చిరుకు జోడీగా తమన్నా నటించగా.. కీర్తి సురేష్ చెల్లెలి రోల్ చేసింది.

# కమిషనర్ సాబ్ జర దేకో

## - బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ లో రోజురోజుకు పెరుగుతున్న అక్రమ నిర్మాణాలు

## - స్వయాన అధికార పార్టీకి సంబంధించిన ఓ కార్పొరేటర్ ఇంటి పైన అక్రమ నిర్మాణమా.?

## - అక్రమ నిర్మాణాలపై కమిషనర్ మౌనం ఎలా.? - కూల్చివేతలు లేనట్టేనా.?



**బోడుప్పల్ (ప్రశ్న న్యూస్)** బోడుప్పల్ లో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ విస్తరిస్తున్నాయి. ఈ క్రమంలో విచ్చలవిడిగా, నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు వెలుస్తున్నాయి. అనుమతులు ఒకలా తీసుకుని కట్టడాలు మాత్రం మరోలా కడుతున్నారు. ఇంత జరుగుతున్నా బోడుప్పల్ కార్పొరేషన్ అధికారులు మాత్రం కళ్లుండీ చూడలేకపోతున్నది. దీంతో తమను అడిగే వారెవరంటూ అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. చర్యలు తీసుకోవడం మానేసి వారితోనే చేతులు కలుపుతున్నది. బోడుప్పల్ కార్పొరేషన్ లో అనేకచోట్ల బహుళ అంతస్తులు వెలుస్తున్న ఎవరూ సరైన నిబంధనలు పాటించడం లేదు. కొందరు అక్రమార్కులు అధికారుల చేతులు తడుపుతూ అధికార పార్టీ నాయకుల అండతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. మూడంతస్తులకు పైన నిర్మాణాలు చేపట్టాలంటే ఆ భవనం చుట్టూ ఫైర్ ఇంజిన్ తిరిగేంతా స్థలం, ఇంకుడు గుంతలు, సెల్లార్, భవిష్యత్ రోడ్డు విస్తరణ అనుకూలంగా ఉండాలి. కానీ ఇవేమి పాటించకుండానే ఇష్టం వచ్చినట్లుగా నిర్మాణాలు చేపడుతున్నారు. అయితే ఈ నిర్మాణాల్లో రాజకీయ జోక్యం ఎక్కువ అవడంతో అడ్డూఅదుపు లేకుండా పోతున్నది. స్వయాన స్థానిక కార్పొరేటర్ నిర్మిస్తున్న బహుళ అంతస్తుకు అనుమతులు అంతంత మాత్రంగానే ఉన్నట్లు గుసగుసలు వినబడుతున్నాయి.

### అధికార పార్టీ అండ తో కార్పొరేటర్ల అవినీతి అక్రమాలు..

అధికార పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు జోక్యం అధికం అవడంతో నిబంధనలు పట్టించుకోకుండా చిన్న గల్లీలు సైతం వదలకుండా పెద్ద పెద్ద అంతస్తులు నిర్మిస్తున్నారు. కేవలం అనుమతి ఒకటి తీసుకుంటే చాలు ఏదైనా చేయవచ్చు అని, నిబంధనలు పాటించాల్సిన అవసరంలేదనే భావనలోకి నిర్మాణదారులు వెళుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఈ నిర్మాణాలతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడటంతోపాటు నగరాభివృద్ధికి సంకటంగా మారే అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

### అధికారుల కనుసన్నల్లోనే..

బహుళ అంతస్తు నిర్మాణాలకు నిబంధనల ప్రకారం సెట్ బ్యాక్ ఉండాలి. కాంపౌండ్ కు చుట్టూ కూడా కొంత స్థలం వదలాలి కానీ అలాంటిదేమీ లేకుండా పలు చోట్ల నిర్మాణాలు చేపడుతున్నారు. అంతేకాదు ఈ కట్టడాలకు పక్కనే ఉన్న డ్రైనేజీలు సైతం ఆక్రమించి మరీ నిర్మిస్తు కార్పొరేషన్ అధికారులలో చలనం లేదు. ఈ అక్రమ నిర్మాణాలకు కార్పొరేషన్ టౌన్ ప్లానింగ్ అధికారులు వెన్నుదన్నుగా నిలుస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది అండతోనే అక్రమ నిర్మాణాలు పుట్టుకొస్తున్నాయని విమర్శలు వస్తున్నాయి.

### భారీగా ముడుపులే కారణమా.?



ఇలాంటి భవంతులు, అక్రమ కట్టడాల నిర్మాణంలో కార్పొరేషన్ అధికారులు భారీగా ముడుపులు తీసుకుని మౌనం వహిస్తున్న అధికారులు చేస్తుంటే అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులకు కూడా ఇలాంటి దందాల్లో వేలు పెట్టి కోట్లు సంపాదిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిర్మాణదారుల నుంచి భారీగా డబ్బులు తీసుకుంటూ దగ్గరుండి పనులకు ఎవరూ అడ్డురాకుండా చూస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. పత్రికలలో కథనాలు వచ్చిన అధికారులు చర్యలు తీసుకోకుండా లంచాలతో సర్దుబాటు చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందువల్లే అక్రమ కట్టడాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా అధికారులు ఎవరూ స్పందించం లేదని తెలుస్తున్నది. ఒకవేళ స్పందించినా తూతూమంత్రంగా నోటీసులు పంపుతున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటున్నారు స్థానికులు.

# ఫుట్ పాత్, రోడ్ల కబ్జాపై చర్యలు ఏవి.?

## - ట్రాఫిక్ పోలీసులు అసలు పట్టించుకోరు

## - టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించరు

## - ఎక్కడ చూసినా ఫుట్ పాత్ ల కబ్జానే

## - కోట్లు ఖర్చు చేసి ఫుట్ పాత్ ల ఆధునికరణ వ్యాపారుల కోసమా.?

## - రోడ్లపై నడకతో ప్రమాదాల బారిన పాదాచారులు

## - అధికార యంత్రాంగం డ్యూటీ చేయడం మానేశారా.?

## - టౌన్ ప్లానింగ్ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు పేరుకే నా సమస్య తీర్చరా.?






**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ లో ట్రాఫిక్ ఓ పద్మ వ్యూహమైతే ఫుట్ పాత్ ల మీద ప్రయాణం ఓ సాహసం లాంటింది. వ్యాపారులు ఫుట్ పాత్ ను కబ్జా చేయడంతో నడిచేందుకు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చర్యలు తీసుకోవాల్సిన ట్రాఫిక్ పోలీసులు, జిహెచ్ఎంసి అధికారులు చోద్యం చూస్తుండటంతో ఫుట్ పాత్మాఫియా మరింత రెచ్చిపోయింది. 90 శాతం ఫుట్ పాత్ లను ఆక్రమించి ఏకంగా అద్దెలకు ఇచ్చి సొమ్ము చేసుకుంటున్నారు. మున్సిపల్ అధికారులకు ట్రాఫిక్ పోలీసులకు కొంతమంది ఫుట్ పాత్ వ్యాపారులు నెల నెల మామూలు ఇచ్చి సంవత్సరాలుగా తమ వ్యాపారాలు నిర్వహిస్తూ ప్రజల ప్రమాదాలకు కారణం అవుతున్నారు. ఇటీవల పంచగుట్ట అమీర్పేట హైటెక్ సిటీ సెంటర్లలో రోడ్లపై టిఫిన్ సెంటర్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కర్రీ పాయింట్లు ఏర్పాటు చేసి పోలీసులకు మున్సిపల్ అధికారులకు మధ్యాహ్న భోజనం రాత్రి భోజనం ఉచితంగా అందివ్వడంతో వాటిని తొలగించకుండా వాళ్లే రక్షిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు ట్రాఫిక్ పోలీసులు డ్యూటీ చేస్తున్నారా.? అంటే ఎందుకు చేయడం లేదు వాహనాల తనిఖీలు ఫోటోలు తప్ప ఫుట్ పాత్ లను క్లియర్ చేయడంలో పూర్తిగా విఫలం చెందారు. ఇక ఫుట్ పాత్ కష్టాలపై జీహెచ్ఎంసి అధికారులకు ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. చివరకు కోర్టులు మొట్టికాయలు వేయడంతో ఆలస్యంగా మేల్కొన్న అధికారులు తూ తూ మంత్రంగా చర్యలు చేపట్టి చేతులు దులుపుకుంటారు. హైదరాబాద్జి లో నిరంతరం రద్దీగా ఉండే అబిడ్స్, అమీర్ పేట, పంజాగుట్ట, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, కాచిగూడా, కోఠి, ఖైరతాబాద్, లక్షీకపూల్, నాంపల్లి, దిల్ సుఖ్ నగర్, తార్నాక, ఉప్పల్, ఎల్బీనగర్, కుషాయిగూడ తదితర ప్రాంతాలలోని ఫుట్ పాత్ లు పూర్తిగా ఆక్రమణలకు గురయ్యాయి. పాదచారులు నడవ లేని దుస్థితినెలకొంది. ప్రధాన రహదారులతో పాటు కాలనీలకు వెళ్లే ఫుట్ పాత్ లపై సెక్యూరిటీ గార్డ్ కోసం గదులు, ఇళ్ళలోకి


పాదచారులకు దారేదీ.?

మెట్లు యదేచ్ఛగా నిర్మించేశారు. ప్రజలు రోడ్లపై నడిచి గాయాలు పాలు కావడం ప్రాణాలు పోగొట్టుకోవడం తో జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. జీహెచ్ఎంసి అధికారులు, ట్రాఫిక్ పోలీసులు. ఫుట్ పాత్ ల ఆక్రమణలకు గురై సంవత్సరాల తరువాత తొలగింపులు ప్రారంభిస్తారు. ఆక్రమణ జరుగుతున్న సమయంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారులు చర్యలు తీసుకోకుండా లంచాలు తీసుకొని మౌనం వహిస్తున్నారు. ఇలా జిహెచ్ఎంసి పరిధిలో ప్రతి చోట ఉన్న దుస్థితి దీనిపై 30 సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్లు అసలు స్పందించరు. ప్రతి నెల ఒకసారి ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగిస్తే బాగుంటుందని కానీ అధికారులు సంవత్సరాలు గడిచిన అటువైపు చూడకుండా ఫుట్ పాత్ కబ్జాల నెల నెల మామూళ్లతో సర్దుకుపోతున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైన ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులు, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించి ఫుట్ పాత్ ల, రోడ్ల కబ్జాపై ఉక్కు పాదం మోపి ప్రజల ప్రాణాలు కాపాడాలని కోరుకుందాం.

### సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో..

సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలోని చిలకలగూడ చౌరస్తా నుండి జామై ఉస్మానియా వరకు మెట్టుగూడ నుండి తార్నాక స్ట్రీట్ నెంబర్ 1 వరకు తార్నాక చౌరస్తా నుండి లాలాపేట వరకు అడ్డగుట్ట లాలాగూడ ప్రాంతాలలో ఫుట్ పాతులు కబ్జా జరిగే పాదాచారు నడదని దుస్థితి ఉన్న ఇప్పటివరకు టౌన్ ప్లానింగ్ అధికారులు ట్రాఫిక్ పోలీసులు వాటిని తొలగించిన దాఖలాలు లేవని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా తార్నాక చౌరస్తాలో హెచ్ పి పెట్రోల్ బంక్ వారు రోడ్డు ఫుట్పాత్ కబ్జా చేసి ఏకంగా కూడా ఏర్పాటు చేసినారు. అదేవిధంగా తాజా కిచెన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫుట్ పాత్ ను తొలగించి పార్కింగ్ ఏర్పాటు చేసుకున్నారు ఇప్పటివరకు సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫుడ్ పాత్ ల కబ్జా సమయంలో అప్పటి ఏసిపి ముంతాజ్ బేగం కు స్థానికులు ఫిర్యాదు చేసిన ఏప్రిల్ 5వ తారీఖు ప్రజా ప్రశ్న దినపత్రికలో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోకుండా కబ్జాదారులకు సహకరించారని స్థానికులు ఆరోపించారు ఇప్పటికైనా జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ ఎసిపి స్పందించి వెంటనే ఫుట్ పాత్ కబ్జాలను తొలగించాలని పాదాచారులు కోరుతున్నారు.

# భువనగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా కూరపాటి శ్రవణ్ కుమార్ అప్లికేషన్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బిజెపి రాష్ట్ర పార్టీ ఆఫీస్ లో భువనగిరి అసెంబ్లీ నుండి బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గా అవకాశాన్నీ అభ్యర్థిస్తు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ( ఓబిసి మోర్చా) కూరపాటి శ్రవణ్ కుమార్ అప్లికేషన్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపేందర్ యాదవ్, గణేష్ ముదిరాజ్, అనూష, బిక్షపతి యాదవ్, నవీన్, ప్రమోద్, కృష్ణ మూర్తి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ బిజెపి అసెంబ్లీ టికెట్ కోసం దరఖాస్తు



సీతాఫలమండి(ప్రశ్న న్యూస్) వచ్చే ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా సికింద్రాబాద్ మున్సిపల్ సెల్ కన్వీనర్ నగరపు శ్యామ్ బిజెపి తరపున పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని కోరుతూ ఆదివారం రాష్ట్ర బిజెపి కార్యాలయంలో నా యొక్క దరఖాస్తు అందజేశారు. ఈ యొక్క దరఖాస్తు కమిటీ సభ్యులు మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జి వారికి అందజేశారు.

# కేసీఆర్ ఎవరినైనా మోసం చేయగలడు..

## - రాములు నాయక్ పరిస్థితి చూస్తున్నారుగా: ఈటల రాజేందర్

**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుపై బీజేపీ నేత, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మరోమారు ఫైరయ్యారు. వైరాలో నిన్న నిర్వహించిన పార్టీ నియోజకవర్గ స్థాయి బూత్ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ఎవరినైనా మోసం చేయగలడని, వైరా ఎమ్మెల్యే ప్రస్తుత పరిస్థితే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు. గిరిజనుడు, పేదవాడు, నోట్లో నాలుకలేనివాడు కావడంతోనే రాములు నాయక్‌కు కేసీఆర్ టికెట్ ఇవ్వలేదని విమర్శించారు. మరో రెండుమూడు నెలల అధికార సమయం ఉన్నా ఆయన అవమానాలు ఎదుర్కొంటున్నారని అన్నారు. వైరా ప్రస్తుత అభ్యర్థి మదన్‌లాల్.. తాను కలిసి హాస్టల్‌లో చదువుకున్నామని గుర్తు చేసుకున్నారు. గత ఎన్నికల్లో ఓడిన తర్వాత ప్రగతి భవన్‌కు వెళ్లలేకపోతున్నానని తన వద్ద ఆయన ఆవేదన వ్యక్తం చేశారని, కేసీఆర్ వద్ద ఎవరి పరిస్థితైనా ఇంతేనని రాజేందర్ విమర్శించారు.

# చంద్రబాబుకు ఖైదీ నెం 7691, జైల్లో సాధారణ దుస్తులు ధరించేందుకు అనుమతి

## - ఆదివారం అర్ధరాత్రి చంద్రబాబును రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించిన పోలీసులు

## - అధికారిక లాంఛనాల అనంతరం జైలు అధికారులకు అప్పగింత

## - జైల్లో చంద్రబాబుకు ప్రత్యేక గది, ఆహారం, ఔషధాలు.

## - మాజీ ముఖ్యమంత్రిగా చంద్రబాబుకు జైలు దుస్తులకు బదులు సాధారణ దుస్తులు ధరించేందుకు అనుమతి



**అమరావతి(ప్రశ్న న్యూస్)** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబుకు కోర్టు జ్యూడీషియల్ రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో పోలీసులు ఆయనను ఆదివారం అర్ధరాత్రి రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్‌కు తరలించారు. జైలు అధికారులు ఆయనకు రిమాండ్ ఖైదీ నెంబర్ 7691ను కేటాయించారు. టీడీపీ అధినేతకు న్యాయస్థానం ఈ నెల 22 వరకూ రిమాండ్ విధించింది. ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ వాహనంలో కాన్వాయ్ వెంట రాగా ఆయనను పోలీసులు జైలుకు తరలించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌జీ భద్రతా సిబ్బంది కూడా ఆయనను అనుసరించారు. మార్గమధ్యంలో ఓ వాహనం బ్రేక్ డౌన్ కాగా దాన్ని పక్కన పెట్టేశారు. విజయవాడ నుంచి రాజమహేంద్రవరం వరకూ చంద్రాబాబు ప్రయాణించే మార్గంలో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఆదివారం అర్ధరాత్రి చంద్రబాబు కాన్వాయ్ జైలుకు చేరుకుంది. అధికారిక లాంఛనాలు పూర్తి చేసిన అనంతరంపోలీసులు ఆయనను జైలు అధికారులకు అప్పగించారు. జైల్లో అధికారులు చంద్రబాబుకు ప్రత్యేక గది కేటాయించడంతో పాటూ కోర్టు ఆదేశాల మేరకు ప్రత్యేకంగా ఆహారం, అవసరమైన మందులు ఇతర వసతులు కల్పించేందుకు ఏర్పాట్లు చేశారు. చంద్రబాబు మాజీ ముఖ్యమంత్రి అయినందున ఖైదీ దుస్తులకు బదులు సాధారణ దుస్తులు ధరించేందుకు అనుమతించారు. అప్పటివరకూ చంద్రబాబు వెంట వచ్చిన ఆయన తనయుడు లోకేశ్ అధికారుల అనుమతితో జైల్లో కాసేపు చంద్రబాబుతో మాట్లాడి వచ్చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588

2లో